ప్రజాశక్తి
సోమవారం 12 ఫిబ్రవరి 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

25 లోపు ఇళ్లపట్టాలు పంపిణీ

- గ్రేటర్ కమ్యూనిటీని తలదన్నేలా కాలనీలు ఏర్పాటు చేస్తాం
- ఇళ్లపట్టాలకు ఎవరు అడ్డుపడ్డా వారి ఇళ్లను ముట్టడిస్తాం..
- ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి వెల్లడి
- అగ్రహారం వద్ద భూములు పరిశీలన

ఇళ్లస్థలాలిచ్చే భూముల మ్యాప్‌ను పరిశీలిస్తున్న బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఈ నెల 20 నుంచి 25వ తేదీలోపు ఒంగోలు నగరంలో అర్హులైన 25 వేల మంది పేదలకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. పేదలకు పట్టాలు ఇచ్చేందుకు అగ్రహారం సమీపంలో రైతుల వద్ద నుంచి సేకరించి, చదును చేస్తున్న భూములను ఆదివారం ఆయన పరిశీలించారు. ముందుగా అక్కడ ఇళ్ల పట్టాలకు భూములు ఇచ్చిన రైతులతో మాట్లాడారు. వారి ఖాతాలలో డబ్బులు ఎంతవరకు జమయ్యాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ భూములు ఇచ్చిన రైతుల ఖాతాలలో ఈ పాటికే 80శాతం నిధులు జమ చేశామని తెలిపారు. మిగిలిన నిధులు కూడా కొద్దిరోజుల్లోనే జమ చేస్తామన్నారు. కొందరు భూముల కొనుగోలులో అవినీతి జరిగిందనే ప్రచారం చేస్తున్నారని, అది పూర్తిగా అవాస్తవం అని చెప్పారు. గతంలో ఇళ్ల పట్టాలు ఇవ్వబోతే అడ్డుకున్నారని, ఈసారి ఎవరైనా అడ్డుపడితే భారీ సంఖ్యలో లబ్ధిదారులతో వారి ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇళ్ల పట్టాలను చదును చేసే కార్య క్రమం బయటవారు చేస్తున్నారని చెబుతున్నారని, కాంట్రాక్టర్ ఎక్కడి వాడైతేమనకేంటి...? అని అన్నారు. గతంలో గుండ్లకమ్మ పైప్‌లైన్ వేసిన వారు, టిడ్కో ఇల్లు కట్టినవారు అంతా స్థానికులేనా.! అని ప్రశ్నించారు. ప్రస్తుతం ఇస్తున్న పట్టా స్థలాలలో గ్రేటర్ కమ్యూనిటీని తలదన్నేలా అన్ని రకాల వసతులు సమకూరుస్తామని తెలిపారు. అగ్రహారం వైపు నుంచి, కొప్పోలు వైపు నుంచి దారి ఏర్పాటుచేస్తామని, పట్టాలు ఇచ్చే చోట స్కూల్, పార్కు, దేవాలయం, హాస్పిటల్.. ఇలా అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. పేదలకు న్యాయం చేసేందుకు ఎంత దూరమైనా వెళతానని చెప్పారు. బాలినేని వెంట నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ ఎం జశ్వంతరావు, ఆర్డీఓ విశ్వేశ్వరరావు, వైసిపి నగర కన్వీనర్ శంకర్ పాల్గొన్నారు.

పాలకపక్షంలో

సమన్వయం కుదిరేనా..?

- టిక్కెట్ల సాధనలోనే గ్రూపులుగా విడిపోయిన నేతలు
- రాజకీయ బదిలీలతో నియోజకవర్గాల్లోనూ కొత్త చిక్కులు
- 'బాలినేని' వ్యూహంపైనే మంత్రుల్లోనూ కలవరం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

పాలకపక్షంలో అంతా గందరగోళంగానే పరిస్థితులు కనిపిస్తున్నాయి. టిక్కెట్ల వ్యవహారంలోనే ముఖ్యనేతల మధ్య సఖ్యత లేదు. ఏకాభిప్రాయం అంతకన్నా లేదు. అధిష్టానం ఏకపక్షంగానే అభ్యర్థుల ఎంపిక చేసింది. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని తప్ప మిగతా ఏడు నియోజకవర్గాల్లో సిట్టింగులను వేరే నియోజకవర్గాలకు బదిలీ చేసిన సంగతి తెలిసిందే. మంత్రులను సైతం మార్చేశారు. ఈ ప్రక్రియ అంతా తాడేపల్లి కేంద్రంగానే సాగింది. టిక్కెట్ల ఎంపికలో తన పాత్ర లేదని తీవ్ర అసంతృప్తితో ఉన్న బాలినేని చాలా రోజుల తర్వాత జిల్లాకు వచ్చారు. ఇళ్ల స్థలాలపై దృష్టి సారించారు.

టంగుటూరు మండలంలో జరిగిన కార్యక్రమాల్లో ఇద్దరు మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగు నాగార్జునలతో కలిసి బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అక్కడ ఓ వేదికపై ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా చర్చకు తావిస్తున్నాయి. సిఎం తనకు అగ్నిపరీక్ష పెట్టారని, ఇద్దరు మంత్రులు ఓడినా తానే కారణమనే పరిస్థితి వచ్చిందన్నారు. అంటే బాలినేని వ్యాఖ్యలు చూస్తే ప్రస్తుతం పార్టీలో పరిస్థితులు ఎలా ఉన్నాయో విదితమవుతోంది. వాస్తవం కూడా ఇదే.. బాలినేని పాత్ర లేకుండానే టిక్కెట్ల ఎంపిక జరిగింది. ఆయనే సీనియర్ నేత. ప్రస్తుతం ఉన్న వైసిపి నేతలందరూ ఆయన తర్వాత వారే.. అన్ని నియోజకవర్గాల్లో బాలినేనిని అభిమానించే బలమైన నేతలున్నారు. ఇప్పుడు వీరంతా బాలినేని నడకను బట్టే ఉంటారా? లేక పార్టీ కోసం ఏదైనా చేస్తారా? అంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎలా స్పందిస్తారో చూడాలి. బాలినేని అభిష్టానికి విరుద్ధంగా పోయే పరిస్థితి కూడా నియోజకవర్గాల్లో కనిపించడం లేదు. ఆయన తీసుకున్న నిర్ణయంతోనే ముందుకు పోతామంటున్నారు. సంతనూతలపాడు, కొండపి, గిద్దలూరు, కనిగిరి తదితర నియోజకవర్గాల్లో బాలినేని అనుచరగణమే కీలకంగా ఉంది. మండలస్థాయి ప్రజాప్రతినిధుల్లో ఎక్కువశాతం మంది ఉన్నారు. అయితే బాలినేని ఇప్పటివరకూ అధిష్టానం తీరుపై తీవ్ర అసంతృప్తితోనే ఉన్నారు. ఎంపీ సీటు విషయంలో ఇంకా వివాదం కొనసాగుతూనే ఉంది. మాగుంటకు తిరిగి టిక్కెట్టు ఇచ్చే యోచనలో పార్టీ కనిపించడం లేదు. ఆయన కోసం బాలినేని ఇప్పటికీ పోరాటం చేస్తున్నారు. దీంతో పాటు పార్టీ కోఆర్డినేటర్ వ్యవహారంపైనా బాలినేని అధిష్టానంతో విభేదించారు. చెవిరెడ్డి బాస్కరరెడ్డికి ఒంగోలు పార్లమెంటుతో పాటు ఉమ్మడి నెల్లూరు జిల్లాలకు బాధ్యతలు అప్పగించారు. ఆయన్నే ఎంపీగా పెట్టాలనే ఆలోచనను బాలినేని వ్యతిరేకించారు. ప్రస్తుతానికి ఎంపీ టిక్కెట్టు వ్యవహారంపై వివాదం ఉన్నందున దాన్ని ఇంకా ప్రకటించకుండా వాయిదా వేస్తూ వస్తున్నారు. ఈ విషయంలో బాలినేని ఒంటరి అయ్యారు. ఎమ్మెల్యేలు గానీ, టిక్కెట్లు పొందిన కొత్త ఇన్‌ఛార్జిలు గానీ నోరువిప్పడం లేదు. మరో వ్యవహారం కొత్తగా తెరపైకి వచ్చింది. బాలినేని తన కుమారుడికి గిద్దలూరు ▶ 2లో

ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

జగన్‌ను ఇంటికి పంపే సమయం ఆసన్నమైంది..

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో టిడిపి నేతలు ▶ 8లో

మాట్లాడుతున్న ఉప కులపతి శారదజయలక్ష్మిదేవి

కర్షకలోకానికి వెన్నుదన్నుగా 'బాపట్ల' కళాశాల

ఉప కులపతి శారదజయలక్ష్మిదేవి ▶ 8లో

పెద్ద కూతుర్ని అమ్మేశాడు.!

- సైకో భర్త నుంచి నన్ను, నా పిల్లల్ని కాపాడండి
- గిరిజన మహిళకు అండగా నిలిచిన 'ఐద్వా'

హాస్పిటల్‌లో కూతుళ్లతో పొట్టెమ్మ

ప్రజాశక్తి-కనిగిరి

'మా పెద్దకూతుర్ని పెళ్లి పేరుతో రూ.3 లక్షలకు అమ్మేసి.. ఆ డబ్బుతో జల్సాలు చేశాడు. ఇప్పుడు నన్ను, నా మిగతా పిల్లలను కూడా చిత్రహింసలు పెడుతున్నాడు.. నన్ను నా పిల్లలను సైకో భర్త నుంచి కాపాడండి' అంటూ ఓ గిరిజన మహిళ వేడుకుంటోంది. సైకో భర్త దాడిలో గాయపడ్డ ఆమె కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతోంది. ఆమెను ఐద్వా నాయకులు ఆదివారం హాస్పిటల్‌లో పరామర్శించారు. తనను, తన పిల్లలను సైకో భర్త నుంచి కాపాడాలంటూ గిరిజన మహిళ ఐద్వా నాయకుల వద్ద బోరున విలపించింది. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాచవరంలో నివసిస్తున్న బాధిత గిరిజన మహిళ దాసరి పొట్టెమ్మ తెలిపిన వివరాల ప్రకారం..కోటేశ్వరరావు గత 20 సంవత్సరాలుగా మద్యానికి, చెడు వ్యసనాలకే బానిసై పొట్టెమ్మకు నరకం చూపిస్తున్నాడు. వీరికి ఐదుగురు ఆడపిల్లలు. పొట్టెమ్మ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తోంది. బిడ్డలను బతికించుకునేందుకు కాయకష్టం ▶ 2లో

వేదికపై మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, పత్తిపాటి పుల్లారావు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

నాడు విద్యార్థులు..నేడు ప్రజాప్రతినిధులు

▶ 4లో

పాలకపక్షంలో సమన్వయం కుదిరేనా.?

(మొదటిపేజీ తరువాయి)

టిక్కెట్టు ఆశిస్తున్నారు. అక్కడ ఈ పాటికే అధిష్టానం మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిని ఖరారు చేసింది. ఆయన అక్కడకు వెళ్లి మండలాల్లో తిరిగే చర్యలు చేపట్టారు. అక్కడ ఆయనకు సహకారం ఎండమావిగానే ఉంది. బాలినేనిని తప్ప మిగతా వారిని ఇతర నియోజక వర్గాల నుంచి వస్తే సహకరించబోమంటున్నారు. రానురానూ ఇదెలా ఉంటుందో చూడాలి. బాలినేని కూడా గిద్దలూరు టిక్కెట్టు తన కుమారుడికి ఆశిస్తున్నారు. ఈ విషయం సిఎం జగన్‌ను కలిసి తేల్చుకోవాలనే ఆలోచనలో ఉన్నారు. దీనిపైనా క్లారిటీ రావాల్సి ఉంది. ఇలా రాజకీయంగా కీలకనేత సంతృప్తిగా లేనందున మిగతా నియోజకవర్గాల్లోనూ దాని ప్రభావం కనిపిస్తోంది. ఎవరికివారే అన్నట్లుగా పోతున్నారు. సమన్వయం లేదు. కలిసి అందరూ మాట్లాడుకునే పరిస్థితి లేదు. ఎడమొఖంపెడమొఖంతోఉన్నారు. ఇద్దరు మంత్రుల్లోనూ గెలుపుపై కలవరం కనిపిస్తోంది. కొత్త నియోజకవర్గాల్లో కుస్తీలు పడుతున్నారు. ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో తెలియక తికమక పడుతున్నారు. కొత్తగా సమన్వయకర్తలుగా ఎంపికైన వారికీ ఏదో తరహాలో ఇబ్బందులు తప్పడం లేదు. పార్టీలో టిక్కెట్లు కోల్పోయిన సిట్టింగులూ సహకరించడం లేదు. బయట నుంచి వచ్చారనే ప్రచారం ముందుకు వస్తోంది. స్థానికత అంశం కూడా చర్చకు వస్తోంది. ముందు నేతలను కలుపుకొని పోవడం పెద్ద సవాలుగా మారింది. కేవలం జగన్ పథకాలూ, డబ్బు ఉంటే సరిపోతుందా? అనే చర్చ కూడా నడుస్తోంది. ఎప్పటి నుంచో నియోజకవర్గాల్లో వర్గాలను ఏర్పాటు చేసుకుని రాజకీయాలు చేస్తున్న నేతలందరినీ బదిలీలు చేయడమే సమస్యగా మారింది. పోటీ చేస్తున్న నేతలూ బలవంతంగానే పోయారు. స్థానిక నేతలూ చులకనగా చూసే పరిస్థితి ఎదురవుతోంది. కొత్త ప్రయోగాల ఫలితం ఎలా ఉంటుందోన్న ఆందోళన కూడా నేతల్లో ఉంది. ఇన్ని సవాళ్ల మధ్య పాలకపక్షం ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంది.

పెద్ద కూతుర్ని అమ్మేశాడు!

(మొదటిపేజీ తరువాయి)

చేస్తుంటే ఆ డబ్బును కూడా కోటేశ్వరరావు లాక్కొని జల్సాలు చేస్తున్నాడు. భార్య, పిల్లలపై విచక్షణారహితంగా దాడి చేస్తూ వేధిస్తున్నాడు. వీరి పెద్ద కుమార్తె భవానిని పొట్టెమ్మెకు తెలియకుండానే పెళ్లి చేస్తానంటూ రూ.3 లక్షలకు విక్రయించి వచ్చిన సొమ్మును జల్సాలకు వాడుకున్నాడు. పొట్టెమ్మతో పాటు ఇతర బిడ్డలపై కూడా మారణాయుధాలతో దాడి చేస్తూ చంపేస్తానని బెదిరిస్తున్నాడు. తనపై దాడి చేయడంతో.. శనివారం రాత్రి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశానన్నారు. భర్త దాడితో గాయపడి చికిత్స పొందుతున్న పొట్టెమ్మను ఐద్వా కనిగిరి పట్టణ అధ్యక్షురాలు ఎస్కే బషీరా ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం సాయంత్రం కలిసి పరామర్శించారు. న్యాయం జరిగే వరకు ఐద్వా అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు ప్రసన్న, చిన్నక్క, అంకమ్మ, ప్రమీల, రమణమ్మ, వెంకటమ్మ, ఎలీషమ్మ పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న వెంకటేశ్వర్లు

ఆలయానికి విరాళం

ప్రజాశక్తి-కొమరోలు: ప్రకాశం జిల్లా కొమరోలు మండలం తిమ్మారెడ్డిపల్లె గ్రామంలో వెలిసిన అవధూత కాశినాయన ఆలయ నిర్మాణానికి టిడిపి కొమరోలు మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటీ వారికి అందజేశారు. ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ బోనేని వెంకటేశ్వర్లు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని చేస్తూ పేదల పాలిట పెన్నిధిగా ఉన్నారన్నారు. ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని కలిగి ఉండాలని, పేదలను ఆదుకోవాలని కోరారు. తదనంతరం వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోనేని ప్రసాద్, కొండారెడ్డి, వెంకటసుబ్బయ్య, వెంకటయ్య, లక్ష్మీనరసయ్య, కొండయ్య, రమణయ్య, నాగేశ్వరరావు, రవి, ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు.

సైన్స్ కళాయాత్రను జయప్రదం చేయండి: జెవివి

ప్రజాశక్తి-పొదిలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న జెవివి నాయకులు

పొదిలి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం సాయంత్రం 7 గంటల నుంచి 10 గంటల వరకు రాష్ట్ర స్థాయి సైన్స్ కళాజాతా కార్యక్రమం జయప్రదం చేయాలని ప్రకాశం జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ జె రమణయ్య కోరారు. ఆదివారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ప్రకాశం జిల్లా జెవివి ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రకాశం జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ జె రమణయ్య మాట్లాడుతూ ఈ కళా జాత కార్యక్రమంలో సైన్స్ మ్యాజిక్ షో, సైన్స్ ప్రయోగాలు, సైన్స్ నృత్యరూపాలు, సైన్స్ పాటలు, సమాజంలో జరిగే అనేక మోసాల గురించి, పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజలను చైతన్య పరచడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 30 మంది కళాకారులు పాల్గొంటున్నారని అన్నారు. జిల్లా కార్యదర్శి బి దేవ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కళాజాత కార్యక్రమం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరమని అన్నారు. కనుక ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రకాశం జిల్లా పూర్వ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ ఇంతవరకు పొదిలి చరిత్రలో కనీవినీ ఎరుగని ఈ కళాజాతా కార్యక్రమానికి ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, సమాజ అభివృద్ధిని ఆకాంక్షించే వారు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు కె యలమందారెడ్డి, గోనె శ్రీనివాసులు, జె వెంకటేశ్వర్లు, పి బాలనరసయ్య, పివి కొండయ్య, పి ఆంజనేయ చౌదరి, ఎంవి శ్రీనివాసరావు, షేక్ మూసాజాని, షేక్ బాజీ, చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, ప్రకాశం జిల్లా యూటీఎఫ్ నాయకులు షేక్ అబ్దుల్‌హై, బాల వెంకటేశ్వర్లు, హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ షేక్ కరిముల్లా బేగ్, పొదిలి డివిజన్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదుల్లా, కోశాధికారి చిట్టెంశెట్టి వెంకట సుబ్బారావు, ప్రకాశం జిల్లా ఆశా వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షురాలు రాఘవమ్మ తదితరులు పాల్గొన్నారు.

నీళ్ల కోసం ధర్నా చేస్తున్న మహిళలు

నీటి కోసం రోడ్డెక్కిన ప్రజలు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

బోర్లు, పథకాలు ఒట్టిపోయాయి. ఈ తరుణంలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను రాష్ట్ర ప్రభుత్వం నిలిపేసింది. ఈ పరిస్థితులపై పలువురు విసిగి ఆగ్రహంతో ఆందోళన బాట పడుతున్నారు. పుల్లలచెరువులో శనివారం రాత్రి మహిళలు టిడిపి, సీపీఐ ఆధ్వర్యంలో రోడ్డెక్కారు. ఖాళీ బిందెలతో సుమారు రెండు గంటల పాటు బైఠాయించారు. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. తాగు నీటిని వెంటనే సరఫరా చేయాలని నినాదాలు చేశారు. ట్యాంకర్ల ద్వారా సరఫరాను నిలిపివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించకపోతే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ ఫాతిమా వచ్చి మాట్లాడి ఆందోళన విరమింపజేశారు.

స్వచ్ఛందంగా ట్యాంకర్లతో నీటి సరఫరా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పెద్ద ట్యాంకర్ వద్ద నీళ్లు పట్టుకుంటున్న దృశ్యం

యర్రగొండపాలెం మండలంలోని అమాను గుడిపాడు గ్రామంలో ఈ నెల ఒకటో తేదీ నుంచి ట్యాంకర్ల ద్వారా నీటి తోలకాన్ని అధికారులు నిలిపివేయడంతో ప్రజలు నీటి కోసం అల్లాడుతున్నారు. గ్రామంలోని డీప్‌బోర్లు పని చేయడం లేదు. దీంతో అమానుగుడిపాడు మాజీ ఎంపిటిసి, టీడీపీ మండల నాయకులు చిట్యాల వెంగళరెడ్డి స్పందించారు. తన సొంత నిధులతో 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన పెద్ద లారీ ట్యాంకర్లను ఏర్పాటు చేసి పెద్దారవీడు మండలంలోని హనుమాన్ జంక్షన్ (కుంట) నుంచి ఐదు కిమీ దూరంలో ఉన్న అమానుగుడిపాడు గ్రామానికి ప్రతిరోజూ రెండు ట్యాంకర్లు చొప్పున నీటిని సరఫరా చేస్తున్నారు. తమ దాహం తీరుస్తున్న వెంగళరెడ్డికి అమానుగుడిపాడు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ఘంటసాలకు భారతరత్న ఇవ్వాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



ఘంటసాల విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

శతాబ్ది గాయకుడు, గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 50వ వర్ధంతిని ఆదివారం యర్రగొండపాలెం పట్టణంలో ఘంటసాల కళాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఘంటసాల కళాపరిషత్ అధ్యక్షుడు చీదెళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక సంస్మరణ సభలు జరిగిన గాయకుడిగా ఘంటసాల చరిత్ర సృష్టించారని తెలిపారు. అలాంటి గొప్ప శతాబ్ది గాయకుడికి భారత అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ఇవ్వాలని కోరారు. తెలుగు భాషకు వరం, ఘంటసాల స్వరం అనే నినాదంతో ముందుకు సాగుతూ తెలుగు భాషను ముందు తరాలకు పదిలంగా వ్యాపింపచేయడమే తమ లక్ష్యమని అన్నారు. తెలుగు భాష ఆచంద్రతారార్కం ప్రకాశించేలా అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల కళాపరిషత్ సభ్యులు కెవి నారాయణ, మెడబలిమి అచ్యుతరావు, దొంతా బాదరయ్య గౌడ్, బొడ్డు పెద్ద ఆంజనేయరెడ్డి, ఆవుల మంత్రు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

షాడో ఎమ్మెల్యేగా పిఎ కృష్ణారెడ్డి

38వ డివిజన్లో అక్రమ నిర్మాణాలు ● కార్పొరేటర్ మలగా రమేష్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు షాడో ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డి పిఎ కృష్ణారెడ్డి వ్యవహరిస్తున్నారని జనసేన పార్టీ నగర అధ్యక్షులు, 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్ ఒక ప్రకటనలో ఆరోపించారు. ఒంగోలు నగరంలో అక్రమ కట్టడాలు, సెటిల్మెంట్లు ఆయన కనుసన్నల్లోనే జరుగుతున్నాయన్నారు. 38వ డివిజన్లో కొన్ని అక్రమ కట్టడాలతో పాటు అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. అక్రమ కట్టడాలపై ప్రశ్నిస్తే బాలినేని పిఎ కృష్ణారెడ్డి కట్టుకోమన్నారని సమాధానం చెబుతున్నారని వివరించారు. ఈ విషయాన్ని సంబంధిత మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫోన్లు చేసినా వారి నుంచి సరైన సమాధానం రావడం లేదన్నారు. కర్నూలు రోడ్డులోని ఓ హోటల్ యజమాని ఎటువంటి అనుమతులు లేకుండా డివైడర్‌ను తొలగించారన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతారని, ప్రభుత్వ అధికారులు నిబంధనలకు లోబడి పని చేయాలని, లేదంటే భవిష్యత్తులో ఇబ్బందులు పడతారని మున్సిపల్ అధికారులను హెచ్చరించారు.

త్రిపురాంతకేశ్వర స్వామి దేవస్థానం

పాలక మండలి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-త్రిపురాంతకం

ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

త్రిపురాంతకేశ్వర స్వామి వారి దేవస్థానం, శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అమ్మవారి దేవస్థానం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవ అభినందన సభ త్రిపురాంతకంలోని బాల త్రిపుర సుందరీదేవి దేవస్థానంలో ఆదివారం ఘనంగా జరిగింది. పాలక మండలి చైర్మన్‌గా ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు, సభ్యులుగా బత్తుల రమణ, మాట నాగేశ్వరరావు, వేముల గురుమూర్తి, మన్నవ వెంకటేశ్వర్లు, పాతకోటి వెంకట రమణమ్మ, యామర్తి శ్రీలత, గోపిశెట్టి ఆదిలక్ష్మి, ఆళ్ల వెంకటేశ్వరరెడ్డితో పాటు ఎక్స్ అఫిషియో మెంబర్‌గా దూపాటి విశ్వనారాయణ శాస్త్రి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్, ఎంపిపిలు కోట్ల సుబ్బారెడ్డి, దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి మాకం జాప్‌పాల్, సర్పంచ్ పొన్నా వెంకటలక్ష్మి, మాజీ ఎంపిపి ఆళ్ల ఆంజనేయరెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డితో పాటు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీ మల్లేశ్వరస్వామి దేవాలయము

మానికేశ్వరం (గ్రా), అద్దంకి(మం)

బాపట్ల జిల్లా

e-Procurement Tender

NIT NO. P/COE/147/2024, Dt:31-01-2024

ప్రహరీ గోడ నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కొరడమైనది. వివరములకు www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

ఇట్లు

కార్యనిర్వహణాధికారి

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన రావి రామనాదంబాబు తండ్రి వెంకట కృష్ణారావుకు సంబందించిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. దస్తావేజు నెంబర్ 4039/2009. మార్టూరు సబ్ రిజిస్టార్ కార్యాలయం లో రిజిస్టర్ జరిగింది. పని నిమిత్తం మార్టూరు నుండి ద్విచక్ర వాహనం పై 05-02-2024 న జొనతాళి వెళుతుండగా దస్తావేజు గల బ్యాగ్ పోయినది. కావున బ్యాగ్ దొరికిన వారు దిగువ తెలిపిన చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు

రావి రామనాదం

తండ్రి వెంకట కృష్ణారావు

మహబూబ్ నగర్ జిల్లా

సెల్ : 7093557439

బయోమెట్రిక్ డివైజ్‌ల కొరతతో..

సచివాలయ సిబ్బంది ఇక్కట్లు

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

బయోమెట్రిక్ డివైజ్‌ల కొరతతో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని 15 సచివాలయాల పరిధిలో 205 మంది వాలంటీర్లు పనిచేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలంటే సచివాలయంలో బయోమెట్రిక్ వేయాల్సి ఉంది. సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ బయోమెట్రిక్ హాజరు వేసి విధులు నిర్వర్తించాల్సి ఉంది.వాలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయాలన్నా, ఇకెవైసి చేయాలన్నా, కులగణన చేయాలన్నారు. బయోమెట్రిక్ తప్పని సరి. బయోమెట్రిక్ వేయించేందుకు డివైజ్ కావాల్సి ఉంది. బయోమెట్రిక్ డివైజ్‌లు లేకపోవడంతో సచివాలయ సిబ్బంది వాలంటీర్లు అవస్థలు పడుతున్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసిన తొలినాళ్ళలో ప్రభుత్వమే బయోమెట్రిక్ డివైజ్‌లు సరఫరా చేసింది. ఆ డివైజ్‌లు మరమ్మతులకు గురి కావడంతో రిపేర్ నిమిత్తం ఒంగోలులో అధికారులకు అందజేశారు. సచివాలయ సిబ్బంది ఫేస్ యాప్ ద్వారా అటెండెన్స్ వేస్తున్నారు. కొందరు వాలంటీర్లు తమ సొంత డబ్బుతో రూ.3 పైగా వెచ్చించి డివైజ్‌లు కొనుగోలు చేసి విధులు నిర్వహించారు. కొంత మంది వాలంటీర్లు ఫేస్ యాప్ ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. రూ.5 వేల జీతంతో పనిచేస్తున్న వాలంటీర్లు 3 వేలు పెట్టి డివైజ్‌లు కొనుగోలు చేయాల్సి రావడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బయోమెట్రిక్ డివైజ్‌లు అందజేయాలని కోరుతున్నారు.

ఫేస్ యాప్ ద్వారా హాజరు వేస్తున్న సచివాలయ ఉద్యోగి

ప్రజలకు అండగా టిడిపి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-శింగరాయకొండ

అన్ని వర్గాల ప్రజలకు టిడిపి అండగా ఉంటుందని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. సోమరాజుపల్లి పంచాయతీ పరిధిలోని తిరుమల పట్టాభి నగర్‌లో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామి ఇంటింటికీ తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలోనే గిరిజనులు, దళితులు అభివృద్ధి చెందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్పుల సింగయ్య చీమకుర్తి కష్ణ, శీలం చంటి వేల్పుల వెంకటరావు, నర్రా రాంబాబు, కూనపురెడ్డి వెంకట సుబ్బారావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

మురుగునీటితో అవస్థలు

ప్రజాశక్తి-కొండపి

కొండపి-2 సచివాలయం ఎదుట రహదారిపై మురుగు నీరు నిలిచింది. దీంతో సచివాలయ సిబ్బంది, ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బం దులకు గుర వుతున్నారు. సైడు కాలువలు పూడి పోవడంతో మురుగునీరంతా రహదారిపై నిలిచింది. మురుగునీటి కారణంగా దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో సచివాయానికి వచిపోయే సిబ్బంది, ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పారిశుధ్య పనులు చేపట్టాల్సిన పంచాయతీ సిబ్బంది, సచివాలయ సెక్రటరీ పట్టించుకోవడం లేదని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిపై మురుగునీరు నిలబడ కుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలకు కోరుతున్నారు.

రహదారిపై ప్రవహిస్తున్న మురుగునీరు

బైరవకోనను సందర్శించిన విద్యార్థులు

సిఎస్.పురం : నెల్లూరు జిల్లా దగదర్తి మండలం వేల్పాడి యుపి స్కూల్ విద్యార్థులు, ప్రకాశం జిల్లా దొనకొండ సాయివిజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థులు భైవరకోన పుణ్యక్షేత్రాన్ని విహార యాత్రలో భాగంగా ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ భైరవేశ్వరస్వామి, శ్రీ త్రిముఖ దుర్గాదేవి అమ్మవారు, శ్రీ నగరేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులకు ఆలయ చరిత్ర గురించి పూజారులు వివరించారు. ఆదివారం కావడంతో భక్తులతు, విద్యార్థులు అధిక సంఖ్యలో వచ్చారు. ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సౌకర్యాలు కల్పించారు.

ఎస్ఐ రమేష్‌బాబుకు సన్మానం

ప్రజాశక్తి-పిసిపల్లి

పిసిపల్లి ఎస్ఐగా టి.రమేష్‌బాబు ఇటీవల బాధ్యతలు చేపట్టారు. అందులో భాగంగా టిడిపి నాయకులు ఎస్ఐను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, ఒంగోలు పార్లమెంటు బీసీసెల్ కార్యదర్శి కోమటికుంట్ల వీరయ్య, ఉండెల పిచ్చిరెడ్డి, గుంటగాని జోషాప్, కసిరెడ్డి హనుమారెడ్డి, చెన్నారెడ్డి, మూలె సత్తిరెడ్డి, బద్దిపూడి ఎబినేజర్, మాధవరపు సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐను సన్మానిస్తున్న నాయకులు

ఎవరికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటా..

ఆర్యవైశ్య ఆరామక్షేత్రం ప్రారంభోత్సవంలో బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

'ఒంగోలు నగరంలో అనేక భూకబ్జాలు జరిగాయి.. వాటి మీద సిట్ వేయించి విచారణ జరిపించిన ఘనత కూడా నాదే.. పేదల భూముల విషయంలో ఎవరికి అన్యాయం జరగకూడదనే ఇలాంటి నిర్ణయం తీసుకున్నా.. నగరంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటా..' అని ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చెప్పారు. స్థానిక శ్రీనివాస థియేటర్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఆర్యవైశ్య ఆరామక్షేత్రం భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన సభలో బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఒక మంచి పనికి స్థలాన్ని కేటాయించాలనే ఉద్దేశంతో ఆర్యవైశ్య ఆరామక్షేత్రం నిర్మాణానికి స్థలాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్యవైశ్యులకు ఎప్పుడూ తోడుగా ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, నగర మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్ చల్లా తిరుమలరావు, శాండిల్యా తదితరులు పాల్గొన్నారు.

ఆరామక్షేత్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలినేని

బండ్లమూడి విద్యార్థిని ప్రతిభ

చీమకుర్తి : ఒంగోలులో నిర్వహిస్తున్న ప్రకాశం బాలోత్సవాలలో చీమకుర్తి మండల పరిధిలోని బండ్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం. హర్షిత డ్రాయింగ్ పోటీలలో జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచింది. డ్రాయింగ్ ఉపాధ్యాయుడు మధు హర్షితకు శిక్షణ ఇచ్చారు. యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎస్.రవి చేతుల మీదుగా హర్షితకు బహుమతి, సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా హర్షితను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాంతారావు, డ్రాయింగ్ ఉపాధ్యాయుడు మధు, ఉపాధ్యాయులు విశ్వభారతి, యు.బ్రహ్మయ్య, ఫణిభూషన్ మాధవి అభినందించారు.

సర్టిఫికెట్ అందజేస్తున్న రవి

బైకును ఢీకొన్న కారు

ఉపాధ్యాయుడికి గాయాలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

కారు బైకును ఢీకొన్న ఘటనలో ప్రభుత్వ ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మార్టూరులో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక జడ్‌పి హైస్కూల్ సమీపంలో నివాసం ఉండే పాలపర్తి శ్రీనివాసరావు యద్దనపూడి జడ్‌పిహై స్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు, శ్రీనివాసరావు బైకుపై యద్దనపూడి నుంచి మార్టూరుకు సర్వీస్ రోడ్డులో వస్తున్నాడు ఈ క్రమంలో స్థానిక ఇంటూరి రెసిడెన్స్ వద్ద ఇన్నోవా కారు బైక్‌కు ఢీకొట్టింది. దీంతో శ్రీనివాసరావుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నర్సరావుపేట ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

టిడిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే

టిడిపిలో చేరిక

శింగరాయకొండ : కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయ స్వామి సమక్షంలో పలువురు టిడిపిలో చేరారు. మండల పరిధిలోని ఊళ్లపాలెం మాజీ ఎంపిటిసి గొల్లపోతు బాలకోటమ్మ ఆధ్వర్యంలో కొక్కిలిగడ్డ గోవిందు,సంకే రోశయ్య, కొక్కిలిగడ్డ వెంకటేశ్వర్లు, గొల్లపోతు శివాజీ, ఏడుకొండలు టిడిపిలో చేశారు. అదేవిధంగా అదే పంచాయతీ పరిధిలోని కొత్తపాలెంకు చెందిన, గంపల ప్రసాదరెడ్డి, రంగని వెంకటేశ్వర రెడ్డి, పోలి రెడ్డి పిచ్చిరెడ్డి, రామకష్ణ టిడిపిలో చేరారు. సోమరాజుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని టిపినగర్‌కు చలంచర్ల శివ, నాగార్జున, పోటురి గణేషు, బాపట్ల కష్ణ, బొజ్జ బ్రహ్మయ్య టిడిపిలో చేరారు. ఎమ్మెల్యే స్వామి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వేల్పుల శింగయ్య, నాయకులు చీమకుర్తి కష్ణ, శీలం చంటి, బాయిరెడ్డి మురళి, చైతన్య, కానాల బాలాజీ పాల్గొన్నారు.

డ్రైవింగ్ స్కూల్‌ను పూర్తి చేయాలి

దర్శి : దర్శిలో చేపట్టిన అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కైపు వెంకట కృష్ణారెడ్డి కోరారు. నిర్మాణంలోనున్న డ్రైవింగ్ స్కూల్‌ను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో డ్రైవింగ్ స్కూల్ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డ్రైవింగ్ స్కూల్ నిర్మాణం గురించి పట్టించుకోలేదన్నారు. దీంతో డ్రైవింగ్ స్కూల్ నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచి పోయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంశీ, సుదర్శన్‌రెడ్డి,కాశి, గణేష్‌నాయుడు, జనార్ధన్‌చౌదరి, నాగరాజు, యశ్వంత్‌రెడ్డి, మణికంఠ, ప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నాగులుప్పలపాడు : మండల పరిషత్ నిధులతో చేపడుతున్న అభివద్ధి పనులకు ఎంపిపి నలమలపు అంజమ్మ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఉప్పుగుండూరులో ఉన్న లోతైన క్యారీలకు ఇరువైపుల పెన్సింగ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. రజక కల్యాణ మండపం రెండవ అంతస్తు నిర్మాణం, కనపర్తి పంచాయతీలోని పల్లెపాలెం లో రామాలయానికి స్లాబ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైసిపి వాణిజ్య విభాగం రాష్ట్రకార్యదర్శి నలమలపు కష్ణారెడ్డి, ఉప్పుగుండూరు సర్పంచి దేవరకొండ జయమ్మ, వైఎస్ ఎంపిపి కన్నా రాధ, ఎంపిటిసి తాటి అనురాధ, మున్నంగి వెంకట్రావు, పేరాల చెన్నకేశవులు, కోటయ్య, నాగేశ్వరావు, సాంబయ్య, శ్రీరామ్మూర్తి, శ్యాంసన్ పాల్గొన్నారు.

టార్పలిన్ పట్టలు అందజేసిన మార్పు గ్రెగొరి

టార్పలిన్ పట్టలు పంపిణీ

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీలోని కటారిపాలెం గ్రామంలో పూరి గుడిసెల్లో నివసిస్తున్న 25ఎస్టీ కుటుంబాలకు మార్పు సంస్థ ఆధ్వర్యంలో రూ.1500 విలువైన టార్పిలిన్ పట్టలు ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ మార్పు విన్సెంట్ పాల్, రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చేగూడి సురేష్, దేవరపల్లి దిలీప్‌కుమార్, మార్పు సంస్థ కో ఆర్డినేటర్ పారా నాగేశ్వరావు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ అనగానికి సత్యప్రసాద్

కల్యాణ మండపానికి భూమిపూజ

ప్రజాశక్తి - రేపల్లె

కల్యాణ మండపం నిర్మించేందుకు దాతలు ముందుకు రావటం అభినందనీ యమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ అన్నారు. మండలంలోని బేతపూడిలో గౌడ కల్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నిర్మా ణానికి విరాళం ఇచ్చిన దాతలను సన్మానించారు. కార్యక మంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధరావు, తాతా ఏడుకొండలు, కేసన రామకృష్ణ, బెల్లంకొండ రాఘవ, విచారపు వీరయ్య, సమ్మెట కోటేశ్వర రావు, పుషాడపు కుమారస్వామి, వేజండ్ల పూర్ణనంద్, నాగుల నరేంద్ర, ఉప్పాల సాంబశివరావు పాల్గొన్నారు.

సభలో ప్రిన్సిపాల్ సత్యప్రసాద్

విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

ప్రజాశక్తి - రేపల్లె

విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య అత్యంత కీలకమైనదని నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపల్ అంబటి సత్యప్రసాద్ అన్నారు. పట్టణంలోని నారాయణ హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికీ జీవితంలో అత్యంత కీలకమైన మలుపు 10వ తరగతితోనే ప్రారంభం అవుతుందని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎజిఎం వెంకటేశ్వరరావు, అకడమిక్ డీన్ ఫణి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ జగదీష్ పాల్గొన్నారు.

నల్ల చట్టాల అమలుకు కేంద్రం కుట్ర

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నరేంద్ర మోడీని గద్దె దించాలని కోరుతూ ఈ నెల 16న దేశ వ్యాప్తంగా జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకులు వీరవల్లి కృష్ణమూర్తి, ఎనికపాటి రాంబాబు ఆధ్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. రైతుసంఘం జిల్లా నాయకులు కందిమళ్ల రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపర్చకుండా మోసగించిందని ఆరోపించారు. రాష్ట్రాన్ని బిజెపి మోసం చేసిందని అన్నారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తోందని అన్నారు. రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని అన్నారు.

నాడు విద్యార్థులు.. నేడు ప్రజాప్రతినిధులు

◆ విఆర్ఎస్ అండ్ వై ఆర్ ఎం కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ◆ హాజరైన మాజీ మంత్రులు ◆ ఆత్మీయ కలయిక..మధురమైన జ్ఞాపకాలు

ప్రజాశక్తి - చీరాల

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయక మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేసిందని, తమకు విద్యను అందించిన విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల అనేకమంది నాయకులను తయారు చేసిందని మాజీ మంత్రులు పత్తిపాటి పుల్లారావు, గంటా శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వాడరేవు పెరల్స్ బీచ్ రిసార్ట్స్ లో వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కళాశాల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులైన మాజీ మంత్రులు పత్తిపాటి పుల్లారావు, గంటా శ్రీనివాసరావు, ప్రముఖ సినీ నటులు కొల్ల అశోక్ కుమార్, అఖిల భారత ప్రజాతంత్ర

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ప్రముఖులు

మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి, మాజీ ఐఆర్ఎస్ అధికారి దగ్గుమల్ల ప్రసాదరావు, వ్యాపారవేత్తలు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులను నాయకులుగా ఉన్నత స్థితిలో ఉండే విధంగా తయారు చేసిందని అన్నారు. కళాశాల వ్యవస్థాపకులకు నివాళి అర్పించారు. విద్యా బుద్ధులు చెప్పిన అధ్యాపకులను సత్కరించుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి రమాదేవి మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఇప్పటి విద్య కలుషితమైందని, విద్యలో నాణ్యత తగ్గిందని అన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తయారు చేయాల్సిన విద్యారంగం ఒక వర్గానికి చాందసభావాలతో తయారు చేసే విధంగా ఉన్నదని అన్నారు. వాటిని సంస్కరించాల్సిన బాధ్యత ఇప్పటి విద్యార్థులు, అధ్యాపకుల్లోనూ ఉన్నదని చెప్పారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఆహ్వానం

నేడు ముక్కోణపు సెంటర్లో ఆవిష్కరణ

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ముక్కోణం పార్కు సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు అందరూ ఆహ్వానితు లేనని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ అన్నారు. మండలంలోని రామకృష్ణాపురం వైసిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో ఆదివారం మాట్లాడారు. అంబేద్కర్ మహనీయులని అన్నారు. ఆయన ఆశయాసాధనకు అందరు కృషి చేయాలని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవటం శుభ పరిణామమని అన్నారు. విగ్రహ ఆవిష్కరణకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, ఎంపీ నందిగామ సురేష్ హాజరైతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి చేతుల మీదగా విగ్రహావిష్కరణ చేస్తారని అన్నారు. ముక్కోణపు సెంటర్లో ఉన్న అంబేద్కర్ పాత విగ్రహాన్ని కొద్దిరోజుల క్రితం తొలగించి దానిని అంబేద్కర్

సమావేశంలో వైసిపి ఇంచార్జి కరణం వెంకటేష్

భవనంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో నూతన హంగులతో ఏర్పాటు చేసిన అంబేద్కర్ కాంసం విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం సోమవారం సాయంత్రం 4గంటలకు ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, కౌన్సిలర్లు మించాల సాంబశివరావు, చీమకుర్తి బాలకృష్ణ, సల్లూరి సత్యానందం, గుంటూరు ప్రభాకరరావు, డాక్టర్ తాడివలస దేవరాజు, సల్లూరి అనిల్ పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వైసిపి కార్యకర్తలతో నరేంద్ర వర్మ

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - బాపట్ల

మండలంలోని స్టువర్టుపురం పంచాయతీ సర్పంచి భోగిరి ప్రసాద్ నేతృత్వంలో 2వందల మంది వైసీపీ కార్యకర్తలు టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో టిడిపిలో ఆదివారం చేరారు. టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు ముక్కామల సాంబశివరావు, గుడిపల్లి సాంబశివరావు, క్లస్టర్ ఇంఛార్జిలు చెన్నుపాటి కిషోర్, కావూరి శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు బండారు వెంకటేశ్వర్లు, చుక్కా పౌల్ రాజు, కేశవ గాంధీ, శివ, జాన్, రాగాల ప్రసాద్, మేనపాటి చంద్ర పాల్గొన్నారు.

కర్లపాలెం : కర్లపాలెంకు చెందిన రెడ్డి, ముస్లిం సామాజిక వర్గాలకు చెందిన 50మంది, పెద్దపులుగు వారిపాలెంకు చెందిన వైసీపీ గ్రామ ఉప సర్పంచ్ నంగు పండు అకమ్మ, 50మంది రెడ్డి వర్గానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరారు. ఏపూరి భూపతి రావు, గొట్టిపాటి శ్రీకృష్ణ, పిట్ల వేణుగోపాలరెడ్డి, నక్కల వెంకటస్వామి, షేక్ బాజి, పిట్ల వసంతరెడ్డి, పఠాన్, భోజీ రాజు, రఫీ, చిలకల సురేంద్ర, కరీముల్లా, సాంబశివరెడ్డి, చలపతిరెడ్డి, గోపి రెడ్డి, సముద్రాల రెడ్డి, వెంకటరెడ్డి, స్వామిరెడ్డి, రామకృష్ణరెడ్డి, పఠాన్ పాల్గొన్నారు.

పర్చూరు : అప్పుడు చంద్రన్న ప్రభుత్వంకు, ఇప్పుటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చాలా వ్యత్యాసం ఉందని, దళితులకు జగన్ ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరిగిందని టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు ఆరోపించారు. కె వీరాస్వామి, జి కనకరాజు, లక్కపోగు సుమన్, కె రాజు, శేషగిరి, శ్యామ్, అశోక్, లక్ష్మణ్, రాజేష్, కోటి, నాగరాజు, ఇజ్రాయిల్, రత్నం పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన కూటమికే ప్రజల మద్దతు

జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్

ప్రజాశక్తి - రేపల్లె

టీడీపీ, జనసేన కూటమికే ప్రజల మద్దత్తు ఉందని జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ అన్నారు. బాబు షఉరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని పట్టణంలోని 1వ వార్డులో ఆదివారం నిర్వహించారు. టీడీపీ, జనసేన నాయకులు ప్రతి ఇంటికి వెళ్ళి సూపర్ సిక్స్ కరపత్రాలు పంచుతూ మహాశక్తి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనకు చమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బటన్

మేనిఫెస్టో ప్రచారం చేస్తున్న టిడిపి, జనసేన నేతలు

నొక్కి ప్రజలపై పన్నులు వేస్తూన్న సిఎం జగన్‌ను గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు జిపి రామారావు, జీవి నాగేశ్వరరావు, వెనిగళ్ల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కత్తి పద్మారావు జోలికొస్తే తీవ్ర పరిణామాలు

ప్రజాశక్తి - చీరాల

కేంద్రంలోని బిజెపి అండతోనే ఆర్ఎస్ఎస్ మూక లు చట్టానికి వ్యతిరేకంగా చెల రేగుతూ దళిత ఉద్యమ నేత కత్తి పద్మారావుపై సోషల్ మీడి యాలో పోస్టింగులో పెడుతు న్నారని, వీటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కారంచేడు మృతవీరుల రుద్ధిరక్షేత్రం వద్ద విలేకర్ల సమావేశం నిర్వహించారు. పద్మారావు దళితుల ఆశాజ్యోతని, ఆయన అంబేద్కర్‌ను

సమావేశంలో కారంచేడు బాధిత దళిత నేతలు

దళితుల పల్లెలకి తీసుకొచ్చిన గొప్ప నాయకుడని అన్నారు. కారంచేడు, చుండూరు, లక్ష్మిపేట లో జరిగిన మారణ కాండలో బాధితుల పక్షాన నిలబడి ఎన్నో త్యాగాలు చేసిన నాయకుడని అన్నారు. తీవ్ర పరిణామాలు జరుగుతాయని హెచ్చరించారు. దుడ్డు భాస్కరరావు, తేళ్ళ సుబ్బారావు, దుడ్డు సుందర రావు, వెంకటస్వామి, రవికుమార్, లక్ష్మినరసయ్య, సులోచన, సైమన్, లూకయ్య పాల్గొన్నారు.

అశోక్ బాబు వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక రథం సెంటర్లో ఏర్పాటు చేసిన 4వ విడత ఆసరా చెక్కుల పంపిణీలో వైసిపి ఇన్చార్జి వరికుట్టి అశోక బాబు చేసిన వ్యాఖ్యలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఖండించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్వాక్రా వ్యవస్థను సృష్టించింది చంద్రబాబు అన్నారు. డ్వాక్రా అంటే జగన్ అనే వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వై కరుణా శ్రీనివాస రావు, కుక్కల వెంకటేశ్వరరావు, కనపర్తి సుందర్రావు, ఎడ్ల జయశీలరావు, బట్టు మల్లికార్జునరావు, సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యానికి నిరసనగా బంధువుల ఆందోళన

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

పాముకాటుకు గురైన బాలికకు వైద్యులు చికిత్సలో జాప్యం చేశారని బాలిక బంధువులు ఆందోళనకు దిగిన ఘటన స్థానిక ప్రభుత్వ వైద్యశాల వద్ద చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం మార్టూరు సమీపంలోని గొట్టిపాటి హనుమంతరావు కాలనికి చెందిన కుందుర్తి వీరాంజనేయులు, మునీంద్ర దంపతుల కుమార్తె ధరణి 4వ తరగతి చదువుతుంది. ఇంటి వద్ద ఆడుకుంటున్న సమయంలో పాము కాటుకి గురైంది. గమనించిన బంధువులు వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. 2గంటలపాటు వైద్యశాల్లో బాలికకు చికిత్స అందిస్తున్నామని చెప్పిన వైద్యులు అనంతరం పాము కాటుకు తమ వద్ద వాక్సిన్ లేదని, గుంటూరు తీసుకెళ్లాల్సిందిగా డ్యూటీలో ఉన్న డాక్టర్ చెప్పడంతో ఒక్క సారిగా బాలిక బంధువులు ఆందోళనకు గురయ్యారు. పోలీసులు అక్కడకు చేరుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది. బాలికను మెరుగైన వైద్యం కోసం చిలకలూరిపేట ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

రాడికల్ సెంటర్ వార్షికోత్సవం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

స్థానిక రాడికల్ హ్యూమనిస్టు సెంటర్ 33వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సభకు కరణం రవీంద్ర బాబు అధ్యక్షత వహించారు. ఫాసిజం – మానవవాదం అంశంపై షేక్ బాబు, సింహాద్రి యల్లమందారెడ్డి వివరించారు. షేక్ దరియావలి, మేడూరి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రాధాకృష్ణ, కరి హరిబాబు, సంగీతరావు, చుంచు శేషయ్య పాల్గొన్నారు.

అంగన్‌వాడీల పోరాటం స్ఫూర్తిదాయకం

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్

ప్రజాశక్తి -కనిగిరి

రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు తమ సమస్యలపై పోరాటం చేసిన ఘనత అంగన్‌వాడీలకు దక్కిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ , సిఐటియు జిల్లా నాయకులు జి.శ్రీనివాసులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిసి.కేశవరావు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కల్పన తెలిపారు. స్థానిక సుందరయ్య భవనంలో కుమారి అధ్యక్షతన అంగన్‌వాడీలకు జిల్లా స్థాయి శిక్షణ తరగతులు రెండో రోజూ ఆదివారమూ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మొండిగా ఉద్యమాన్ని నీరుగారి చేలా వ్యవహరించినా అంగన్‌వాడీలు పట్టించు కోకుండా తమ పోరాట పటిమను చాటి ప్రభుత్వం దిగివచ్చేలా పోరాడారన్నారు. సమస్యలు ఏవైనా పోరాటాల ద్వారానే సాధించుకోవచ్చని నిరూపించారన్నారు. అంగన్‌వాడీల పోరాటం స్ఫూర్తిదాయమని తెలిపారు. ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం అందుకు సహకారం అందిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాయళ్ల మాలకొండయ్య, రంగారావు, మహాలక్ష్మి, రాధా, సీత,రజిని, రామ సుబ్బులు , ఎల్లమ్మ, మహిళా సంఘం నాయకులు ప్రసన్న, బషీరా తదిదిరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎం రమేష్

టిడిపితోనే బీసీల అభివృద్ధి : స్వామి

ప్రజాశక్తి-కొండపి

టిడిపితోనే బీసీల అభివృద్ధి సాధ్యమని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. బీసీల సంక్షేమం కోసం గతంలో చంద్రబాబు నాయుడు పెద్దపీట వేసినట్లు తెలిపారు. స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ కూడలి వద్దనున్న ఎన్‌టిఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాల వద్ద ఆదివారం రాత్రి జయహో బీసీ సభ నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా , ఆర్‌టిసి బస్టాండ్ కూడలి వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఎన్‌టిఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సభలో ఎమ్మెల్యే స్వామి మాట్లాడుత బీసీలకు రాజకీయంగా పదవులిచ్చి వారి ఎదుగుదలకు టిడిపి తోడ్పాటు నందించిందన్నారు. బీసీల ఆర్థిక, రాజకీయ , సామాజిక అభివృద్ధికి టిడిపి కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు యలమందనాయుడు, రాష్ట్ర నాయకుడు వసంతరావు, రాష్ట్ర మహిళా నాయకురాలు రావిపాటి సీతమ్మ, ఎంసి మాజీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, బీసీ సెల్ రాష్ట్ర నాయకుడు బత్తుల నారాయణస్వామి, నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి దేపూరి రత్తమ్మ, దేపూరి సుబ్బారావు, కాశయ్య, బీసీ నాయకులు, జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

మండలాభివృద్ధికి కృషి : ఉగ్ర

ప్రజాశక్తి-సిఎస్.పురం

సిఎస్‌పురం మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని చింతపాడులో టిడిపి ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ పేదలను ఆదుకునే కృషి చేస్తామని తెలిపారు. మండలాన్ని అన్ని విధాలుగా అభివద్ధి చేసేందుకు కషి చేస్తానని తెలిపారు. వైసిపి ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తున్నదని అలాంటి దుర్మార్గపు పాలనకు అంతం పలకాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టు, ట్రిపుల్ ఐటి, రైల్వే లైను, ఇంటింటికీ తాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని అభివద్ధి చేయాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకురావాలన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కనిగిరి ప్రాంతం నుంచి వలసలు నివారించేందుకు పరిశ్రమలు ఏర్పాటుకు కషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వెంగయ్య, నాయకులు నాగిశెట్టి చినమాల కొండయ్య, మాజీ ఎంపిపి తోడేటి పెద్దఅల్లూరయ్య, షేక్ అబ్దుల్లా, దాసరి మల్లికార్జున, గుంటిమడుగు శ్రీనివాసులు, పసుపులేటి గురుకష్ణ, చాలా సుబ్బయ్య, చావా శేఖర్, బత్తుల వెంకటాద్రి, ముప్పాళ్ళ వెంకట నరసరాజు, పాములపాటి నరసయ్య, అంబవరం సర్పంచి కొండూరు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-శింగరాయకొండ

మాగుంట చారిటబుల్ ట్రస్ట్ మరియు సింగర్ కంపెనీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఊళ్లపాలెం గ్రామంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి సహకారంతో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఊళ్లపాలెం సర్పంచి పాకనాటి అనసూయమ్మ, ఉపసర్పంచి కాళహస్తి వెంకరెడ్డి, షేక్ నాసీర్, పాకనాటి సుబ్బారెడ్డి, మాజీ ఎంపిటిసి బిల్లా కోటేశ్వరరావు, మాజీ సర్పంచి ఆరేటిలక్ష్మీనారాయణ, వార్డు మెంబర్లు పిన్నా రుక్మిణీ, అక్కలం వెంకటలక్ష్మి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండల పరిధిలోని చింతపూడి, పిల్లిపల్లి , రెడ్డిగారిపల్లి గ్రామాలకు చెందిన 50 కుటుంబాల వారు టిడిపి పార్టీలో చేరారు. చింతపూడి గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 30 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పిల్లిపల్లి గ్రామం లో15 కుటుంబాల వారు, రెడ్డిగారిపల్లిలో 5 కుటుంబాల వారు టిడిపి చేరారు. చింతపూడి మాజీ సర్పంచి గుంటి మడుగు శ్రీనివాసరాజు, గోనిపూడి ప్రసాదు, యాసారపు వెంగయ్య, పులి జేమ్స్, రాజేష్ కుమార్ , రవి, ఏబేలు, మల్లికార్జున యాదవ్, రామాంజనేయులు తదితరులు టిడిపి గ్రామ నాయకుడు గుంటిమడుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. అదేవిధంగా పిల్లిపల్లి గ్రామంలో కోనంగి వెంకట కొండయ్య ఆధ్వర్యంలో గాయపు పోలయ్య పిచ్చయ్య, జయంబు తిరుపతయ్య, రమేష్, చినకొండు తిరుపతయ్య, దొర తిరుపతయ్య, గాయపు అటేలయ, పోలయ్య, పంతగాని రవికుమార్, పెద్ద అటేలయ మరికొందరు టిడిపిలో చేరారు. రెడ్డిగారిపల్లె లో దాసరి ఆదినారాయణ, హరి, పేరు స్వాముల రాములు, దాసరి వెంకటేశ్వర్లు, శంకరయ్య తదితరులు టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగిశెట్టి చిన్నమాల కొండయ్య, పసుపులేటి గురుకష్ణ, గుంటిమడుగు శ్రీనివాసులు, షేక్ అబ్దుల్లా, తోడేటి పెద్దఅల్లూరయ్య, చావా సుబ్బయ్య, చావా శేఖర్, పిల్లిపల్లి శ్రీను, రామకష్ణంరాజు, .రవికుమార్, నరసరాజు,టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

గెలిపిస్తే అభివృద్ధి చేస్తా : బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

ఐటి, నాన్ ఐటి ఉద్యోగులు ఎన్నికల్లో తన గెలుపునకు సహకరించాలని వైసిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కోరారు. హైదరాబాదులోని కూకటపల్లి హౌసింగ్ బోర్డులోని పంక్షన్ హాలులో హైదరాబాదులో ఉద్యోగం నిర్వహిస్తున్న దర్శి నియోజక వర్గ పరిధిలోని ఐటి, నాన్‌ఐటి ఉద్యోగులతో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఐటి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. తనను దర్శి నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా ప్రకటించినట్లు జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఐటి ఉద్యోగులు తన గెలుపు కోసం కృషి చేయాలన్నారు. తనను గెలిపిస్తే అండగా ఉంటానని తెలిపారు.దర్శి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తొలుత వైఎస్ఆర్, బూచేపల్లి సుబ్బారెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సతీమణి నందిని, ఐటి, నాన్‌ఐటి ఉద్యోగులు పాల్గొన్నారు.

వెంకటరామిరెడ్డికి నివాళి

ప్రజాశక్తి-వెలిగండ్ల

కంకణంపాడు మాజీ సర్పంచి శ్యామల వెంకటరామిరెడ్డి శనివారం రాత్రి మృతిచెందారు. ఈ విషయం గురించి తెలుసుకున్న వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ వెంకటరామిరెడ్డి మృదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. నివాళు లర్పించిన వారిలో జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జడ్‌పిటిసి రామన తిరుపతిరెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి, వైసిపి నాయకుడు నాగూర్‌యాదవ్, కటికల వెంకటరత్నం ఉన్నారు.

నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణయాదవ్

డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నివాళి..

మాజీ సర్పంచి శ్యామల వెంకటరామిరెడ్డి అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే, టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. అదేవిధంగా నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు దేశిరెడ్డి రత్నాకర్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మతి చెందాడు. ఆయన మృతదేహాన్ని డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళుర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. నివాళు ర్పించిన వారిలో టిడిపి మండల మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, వెలిగండ్ల ఎంపిటిసి చిలకల వెంకటేశ్వరరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, సుబ్రమణ్యం, పోకల పుల్లారెడ్డి, బొప్పరాజు లక్ష్మీనారాయణ, రావూరి వెంకటరెడ్డి తదితరులుఉన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

గృహప్రవేశ వేడుకల్లో బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

దర్శి పట్టణానికి చెందిన కొత్తమారం నాగిరెడ్డి స్థానిక కురిచేడు రోడ్డులో నూతన గృహ ప్రవేశ వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకల్లో జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొని నాగిరెడ్డి కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'వెలిగొండ'తో కాంట్రాక్టర్లకు లబ్ధి

ప్రాజెక్టుపై స్పష్టత ఇవ్వాలి • డిజైన్ ప్రకారం లేదని తప్పుబట్టిన 'కాగ్' • సిపిఎం జిల్లా కార్యదర్శి జివి కొండారెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం రైతులకు ప్రయోజనం ఏమాత్రం చేకూర్చుతుందో తెలియదు కానీ... కాంట్రాక్టర్లకు మాత్రం లబ్ధి చేకూర్చిందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి ఆరోపించారు. డిజైన్ ప్రకారం ప్రాజెక్టు నిర్మాణం జరగపోవడంతో కాంట్రాక్టర్లకు అదనంగా రూ.879 కోట్లు లబ్ధి చేకూరిందని ఆరోపించారు. ఈ మేరకు కాగ్ నివేదికలో వెల్లడైందని ఆయన చెప్పారు. ఆదివారం స్థానిక రెడ్డి మహిళా జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జివి కొండారెడ్డి మాట్లాడారు. 2017 నుంచి 2021 మధ్యకాలంలో కాలువల్లో, టన్నెల్లో తగ్గిన సామర్థ్యాన్ని కాగ్ గుర్తించినట్లు చెప్పారు. అంచనాలు మాత్రం డిజైన్‌లో చూపిన విధంగా రూపొందించారు. దీంతో ప్రజాధనం దుర్వినియోగమయ్యిందని ఆరోపించారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులకు, ఖర్చుచేసిన నిధులకు పొంతన లేకుండా పోయిందన్నారు. ప్రాజెక్టు తొలిదశ నేటికీ

మాట్లాడుతున్న జివి కొండారెడ్డి

పూర్తి కాలేదన్నారు. రెండో దశ ఎప్పుడు పూర్తవుతోందో కూడా తెలియదన్నారు. కరువు ప్రాంతంలో ప్రాజెక్టు లక్ష్యానికి తూట్లు పొడిచారని విమర్శించారు. సొరంగ మార్గాల వద్ద నీటిని సరఫరా చేసే సామర్థ్యం 483 క్యూసెక్కులు కాగా కాలువ సైజు తగ్గిపోవడంతో 328 క్యూసెక్కుల నీరు మాత్రమే వస్తోందన్నారు. దీంతో ప్రాజెక్టులోకి నీటిని వరదల సమయంలో సకాలంలో నింపుకోలేమన్నారు. వెలిగొండ ప్రాజెక్టు లక్ష్యానికి పాలకులు తూట్లు పొడిచినట్లేనని ఆరోపించారు. వెలిగొండలో నాలుగో గ్యాప్ నిర్మాణం ఎవరికీ తెలియదన్నారు. కాగ్ నివేదికలో ఇది బయటపడిందన్నారు. దాన్ని నిర్మిస్తేనే పూర్తి స్థాయిలో ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుందన్నారు. సొరంగాల్లో ఇంకా లైనింగ్ పనులు మిగిలి ఉన్నాయన్నారు. వెలిగొండ విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. తొలిదశ ఎప్పుడు ప్రారంభిస్తారో.. రెండో దశ పనులు ఎప్పటికి పూర్తి చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కరువు పీడిత ప్రాంత ప్రజల ఆశాజ్యోతి వెలిగొండ విషయంలో పాలకులు చిత్తశుద్ధితో వ్యవహరించి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. వెలిగొండకు నికర జలాల కోసం ప్రయత్నించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి సోమయ్య, సిపిఎం నాయకులు డికెఎం రఫీ తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

ప్రజాశక్తి-మార్కాపురం

అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక రెడ్డి మహిళా జూనియర్ కళాశాలలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్యకర్తలకు అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో అంగన్‌వాడీలు సమ్మె విరమించినట్లు తెలిపారు. సదస్సులో సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫీ, సిఐటియు మాజీ నాయకులు డి సోమయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి పి రూబెన్, సిఐటియు కంభం మండల కార్యదర్శి షేక్ అన్వర్, నాగరాజు, విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం డిఎస్‌పిగా బాలసుందరరావు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం డిఎస్‌పిగా బాలసుందరరావు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వచ్చే ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'ఉడుముల'ను కలిసిన అన్నా రాంబాబు

ప్రజాశక్తి-పొదిలి

మార్కాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జిగా నియమితులైన గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు ఆదివారం కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాస్‌రెడ్డిని పొదిలిలోని ఆయన నివాసంలో కలిశారు. ఇన్‌ఛార్జిగా నియమితులైన తరువాత తొలిసారిగా కార్యాచరణలోకి దిగిన అన్నా మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి మామ అయిన ఉడుములను కలవడంతో నిన్నమొన్నటి వరకు నిస్తేజంగా ఉన్న కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. కొనకనమిట్ల ముఖ్య నాయకులను ఉడుముల శ్రీనివాసరెడ్డి.. రాంబాబుకు పరిచయం చేశారు. అనంతరం వారంతా మార్కాపురం నియోజకవర్గ పరిచయ వేదిక కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల ఎంపిపి మురళీకృష్ణ యాదవ్, పొదిలి ఆర్యవైశ్య సంఘం నాయకులు కంకణాల రమేష్, శివాలయం ట్రస్టుబోర్డు ఛైర్మన్ యక్కలి శేషగిరిరావు, మండల యూత్ అధ్యక్షులు చలమారెడ్డి, విద్యార్థి విభాగం నాయకులు సంజీవ రెడ్డి, సచివాలయ కన్వీనర్ వెంకటరెడ్డి, సిసికెఆర్ శ్రీనివాస రెడ్డి, కలశం అంజిరెడ్డి, దోర్నాల చిన్న నారాయణరెడ్డి, పమిడి మర్రి తిరుపాలు, ఎంఆర్‌ఎఫ్ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

హోటల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి నాగార్జున, ప్రణీత్‌రెడ్డి

భాయ్ హోటల్ ప్రారంభం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఒంగోలు నగర కార్పొరేషన్ పరిధిలోని పేర్నమిట్ట డౌన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన భాయ్ టిఫిన్ అండ్ టీ హోటల్‌ను రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున, వైసిపి యువ నాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. పేర్నమిట్టకు చెందిన సంతనూతలపాడు నియోజకవర్గ వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ రావూరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో హోటల్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జడ్పిటిసి దుంపా రమణమ్మ, సొసైటీ అధ్యక్షులు కత్తినేని చంచు రామిరెడ్డి, దుంపా యలమందారెడ్డి, మాజీ అధ్యక్షులు రావూరి కష్టారెడ్డి, సచివాలయ కన్వీనర్ షేక్ నవీన్, 40వ డివిజన్ కార్పొరేటర్ తేళ్ల చంద్రశేఖర్, వైసిపి నాయకులు నూకతోటి ఈశ్వరరావు, కే రమణయాదవ్, వైసిపి సీనియర్ నాయకులు బొలినేని కృష్ణయ్య, ఎస్ నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న మాటే శిరోధార్యం

ఎమ్మెల్యేలు 'అన్నా', 'కుందురు'

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాటే తమకు శిరోధార్యమని మార్కాపురం, గిద్దలూరు శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి, అన్నా వెంకటరాంబాబు అన్నారు. వైసిపి అభ్యర్థులు అటుఇటుగా మారిన వేళ మార్కాపురం సమీపంలోని

ఎమ్మెల్యేలు అన్నా, కుందురు ఆలింగనం

'ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల'లో పరిచయ కార్యక్రమం ఆదివారం జరిగింది. వైసిపి మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్తగా గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబును నియమించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నిర్వహించిన పరిచయ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ వైసిపికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు అన్నా వెంకటరాంబాబును పరిచయం చేశారు. వైసిపి అధినేత సిఎం జగన్ సమకాలీన రాజకీయ పరిస్థితులు, సామాజిక సమతుల్యతలను దృష్టిలో పెట్టుకొని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో వ్యూహాత్మక అడుగుల్లో భాగంగా మార్కాపురం, గిద్దలూరులో మార్పులు చేశారని అన్నారు. మా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోమన్నారు. జగనన్న మళ్లీ సిఎం కావాలన్నారు. వచ్చే ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గం నుంచి అన్నా వెంకటరాంబాబు విజయం కోసం పనిచేయాలని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసిపికి చెందిన ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గంలోని వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-గిద్దలూరు: పట్టణంలో టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో శనివారం రాత్రి పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి. కంభం మండలం ఎర్రబాలెం పంచాయతీలోని

టీడీపీలో చేరిన బీసీలు

చిన్ననల్లకాల్వ గ్రామానికి చెందిన 15 కుటుంబాలు, మరియు గిద్దలూరు మండలంలోని గుమ్ముళ్లపల్లె గ్రామానికి చెందిన 15 కుటుంబాలు మొత్తం 30 ముదిరాజ్ సామాజికవర్గ బీసీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం, అశోక్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీలో చేరిన చిన్ననల్లకాల్వ గ్రామానికి చెందిన ఎస్ లక్ష్మయ్య, ఎస్ పెద్దరామయ్య, ఎస్ బలరామయ్య, రామయ్య, నాగన్న, ఎం వెంకటయ్య, పి తిరుపతి, ఎస్ లక్ష్మయ్య, టి మల్లయ్య, ఎం సుధాకర్, జయరాములు, రామకృష్ణ, పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో బేస్తవారిపేట పట్టణానికి చెందిన సత్యేలి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో 70 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సత్యేలి రంగయ్య, సత్యేలి కాశి, చెక్కా సరస్వతి, వీణ, బాదం కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు సొరెడ్డి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంటక నరసింహయాదవ్, ఎంపీటీసీ సభ్యులు పూనూరు భూపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు, క్లస్టర్ ఇన్‌ఛార్జి ముప్పూరి రామయ్య, యువకులు పాల్గొన్నారు.

రావిపాటి సుశీలకు ఘన నివాళి

నివాళి అర్పించిన పలువురు వైద్యులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డాక్టర్ రావిపాటి ప్రసాదరావు సతీమణి, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ రావిపాటి జయశేఖర్ తల్లి రావిపాటి సుశీల భౌతిక కాయానికి పలువురు వైద్యులు ఘనంగా నివాళి అర్పించారు. రావిపాటి సుశీల శనివారం ఒంగోలులో మరణించారు. స్థానిక నెల్లూరు బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న ప్రసాద్ ఎముకల ఆసుపత్రిలో ఆదివారం రావిపాటి సుశీల భౌతిక కాయాన్ని సందర్శనార్థం ఉంచారు. రావిపాటి సుశీల భౌతిక కాయానికి ప్రముఖ ఆసుపత్రుల అధినేతలు, పలువురు వైద్యులు డాక్టర్ కె సీతారామయ్య, డాక్టర్ ఆలూరి ప్రభాకరరావు, డాక్టర్ ఫణిధర్, డాక్టర్ మన్నే వీరయ్య చౌదరి, డాక్టర్ నామినేని కిరణ్ ఘనంగా నివాళి

సుశీలకు నివాళి అర్పిస్తున్న దృశ్యం (ఇన్‌సెట్‌లో) సుశీల

అర్పించారు. అనంతరం ప్రసాద్ ఎముకల ఆసుపత్రి నుంచి అంతిమ యాత్ర ప్రారంభమై ఒంగోలు బస్టాండ్ సమీపంలోని మహా ప్రస్థానంలో వరకు అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ ఆసుపత్రుల అధినేతలు, వైద్యులు, డాక్టర్ రావిపాటి జయశేఖర్, బంధువులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు సత్కారం

ప్రజాశక్తి-పొదిలి

వైసిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమితులైన గిద్దలూరు శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు ఆదివారం పొదిలికి వచ్చిన సందర్భంగా స్థానిక విశ్వనాథపురం ఆంజనేయస్వామి గుడి వద్ద పొదిలికి చెందిన

ఎమ్మెల్యే రాంబాబును సత్కరిస్తున్న ఎంపిపి వాకా వెంకటరెడ్డి తదితరులు

నాయకులు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, జిల్లా ఎంపిపిల సంఘం అధ్యక్షులు, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, పొదిలి మాజీ ఎంపిపి కోవెలకుంట్ల నరసింహారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, మాదాలవారిపాలెం మాజీ సర్పంచ్ పెమ్మని ఓంకార్ యాదవ్, మాజీ మండల వైసిపి యూత్ అధ్యక్షులు గుంటూరు పిచ్చిరెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ వెన్నా శ్రీరామిరెడ్డి, పట్టణ యూత్ గౌస్ బాషా, యువ కార్యకర్తలు పాల్గొన్నారు.

పొదిలి నాయకుల సత్కారం

మార్కాపురం సమన్వయకర్తగా నియమితులైన గిద్దలూరు శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు పరిచయ వేదిక కార్యక్రమం ఆదివారం మార్కాపురంలో సిట్టింగ్ ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, కసిరెడ్డి వెంకట రమణారెడ్డి, ముక్కు శ్రీనివాసరెడ్డి గజమాలతో ఇద్దరు శాసనసభ్యులను సత్కరించారు. అదే విధంగా అన్నా వెంకట రాంబాబును, వారి కుమారుడు అన్నా కృష్ణ చైతన్యను పరిచయ వేదిక కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే కె నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పరిచయ కార్యక్రమంలో మాదాలవారిపాలెం సచివాలయం కన్వీనర్ గుంటూరి నాగిరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ ఆనికాళ్ళ ఈశ్వరరెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ చల్లా వెంకట రామిరెడ్డి, పోతవరం వైసిపి యూత్ నాయకుడు, గృహ సారథి బోనం బ్రహ్మరెడ్డి, కామునూరి వెంకటరావు, పెమ్మని రమేష్, కామునూరి రాముడు పాల్గొనగా మండలం లోని వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు మార్కాపురం పరిచయ వేదిక కార్యక్రమానికి తరలివెళ్లారు.

వైసిపి నుండి టిడిపిలో చేరిన కార్యకర్తలతో ఆనందబాబు

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని కోనేటిపురం, సూరేపల్లి, తాతావారిపాలెం గ్రామాల నుండి సుమారు 40కుటుంబాలకు చెందిన వైసీపీ కార్యకర్తలు మాజీ మంత్రి నక్కా ఆనందబాబు సమక్షంలో టిడిపిలో ఆదివారం చేరారు. ఆనందబాబు వారికి టిడిపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కోళ్లపాలెం గ్రామం నుండి 35కుటుంబాలు టిడిపిలో చేరారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ వాకా శేషుబాబు, నాయకులు గోవర్ధనగిరి నవీన్, సుధాకర్, జల్లి కుటుంబరావు, ఎర్రగళ్ల సాంబయ్య, రాయన ప్రసాదరావు పాల్గొన్నారు.

ఆశ్రమానికి నిత్యావసరాలు అందజేస్తున్న దాతలు

వృద్ధాశ్రమానికి సరుకులు వితరణ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నూతలపాడు ఆశ్రయ వృద్ధాశ్రమానికి దాతలు సహకారం అందించారు. అమెరికాకు చెందిన సహృదయ ఫౌండేషన్‌కు చెందిన తాడివాక బిందు వృద్ధాశ్రమానికి రూ.20వేల విలువ చేసే నిత్యవసర సరుకులను వైసిపి నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగబైరు శ్రీనివాసరావు, కార్యదర్శి పంబీ సదానందరెడ్డి, రాజగోపాలరెడ్డి, పోలూరి శివారెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు భవనం శ్రీనివాసరెడ్డి, జయలక్ష్మి, శ్రీసాయి పాల్గొన్నారు.

కోలాట ప్రదర్శన

ప్రజాశక్తి - పర్చూరు

శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అఖండ దీపారాధన, నామ సంకీర్తనలతో భజనలు నిర్వహించారు. కోలాటంతో గ్రామోత్సవం నిర్వహించారు. తీర్థ ప్రసా దాలను అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీరాం వెంకట సుబ్బారావు, వైవి సుబ్బారావు, బాపనపల్లి భాస్కర రావు, కె వీరాంజనేయులు, పి గురుబాబు, బి అవినాష్, ఎన్ వెంకటరమణ, జి అనసూయమ్మ, పాబోలు వెంకన్న, ఎల్ వెంకటేశ్వరరావు, కె వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డిఎం

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక ఆర్టీసీ డిపో ద్వారా నడిచే బస్సు సర్వీసులతో తలెత్తే సమస్యలపై ప్రజలు, ప్రయాణికుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు డయల్ యువర్ డిఎం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. సోమవారం ఉదయం 10గంటల నుండి 11వరకు 99592 25425 నెంరుకు సంప్రదించాలని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే గొట్టిపాటి పర్యటన

ప్రజాశక్తి - పంగులూరు

హాజరైన ఎమ్మెల్యే గొట్టిపాటి

నూజిల్లపల్లిలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ ఆది వారం పర్యటిం చారు. గ్రామానికి చెందిన విప్పర్ల నాగేశ్వరరావు ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామానికి చెందిన గంగా నాగమ్మ దశదినకర్మకు హాజరై చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వెంట గొట్టిపాటి కాజాస్వామి, మాజీ జెడ్పిటిసి కర్రీ వెంకట సుబ్బారావు, మాజీ సర్పంచ్ గొట్టిపాటి అనంతలక్ష్మి, మద్దినేని అనిల్, శానం సుబ్బారావు, విప్పర్ల పోతురాజు పాల్గొన్నారు

తీరనున్న శ్మశాన దారి సమస్య

ప్రజాశక్తి -కారంచేడు

మండలంలోని దగ్గుబాడు పంచాయతీ అంబేద్కర్ నగర్, అరుంధతి నగర్ కాలనీ వాసులకు దశాబ్ద కాలంగా ఉన్న స్మశాన దారిసమస్య తీరనుంది. ఇటీవల కాలంలో సర్పంచి గేర రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో స్మశాన దారి సమస్య తీరడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. కాలనీలో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు నిర్వహించడానికి స్మశానానికి రహదారి లేకపోవడంతో పొలాల గట్ల మధ్య నుంచి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. వర్షాకాలంలో అయితే వారి బాధ వర్ణనాతీతంగా ఉంది. పొలాల్లో నీరు నిలిచి ఉన్నప్పుడు మృతుని అంతక్రియలు నిర్వహించడానికి నరకయాతనపడే పరిస్థితి ఉండేది. తాజాగా సర్పంచి రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో దళితుల స్మశానానికి రహదారి ఏర్పాటు కోసం ప్రయత్నా లు చేశారు. రహదారి కోసం సుమారు రూ.3లక్షలు వెచ్చించి దారికి అవసరమైన పొలాన్ని కొనుగోలు చేశారు. రహదారి కోసం పనులు మొదలు పెట్టారు. రహదారికి అడ్డుగా ఉన్న పంట కాలవపై కల్వర్టు ఏర్పాటు చేసి అనంతరం స్మశాన వాటికకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.12లక్షలు నిధులు పంచాయతీ నుండి కొంత, 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి కొంత ఏర్పాటు చేశారు. వారితోపాటు స్మశానానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కోసం అంబేద్కర్ నగర్, అరుంధతి నగర్ కాలనీ వాసుల నుండి కొంత విరాళాలు కూడా సేకరించి ఏర్పా ట్లు చేసినట్లుగా సర్పంచి చెప్పారు. కొద్ది రోజుల్లో దళితుల స్మశానానికి రహదారి ఏర్పాటు కానుండటం పట్ల స్థానికులు హర్షణ వ్యక్తం చేశారు.

స్మశానానికి దారి పనులు చేయిస్తున్న సర్పంచ్ ఠాగూర్

రోటరీ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

ప్రజాశక్తి - పంగులూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రోటరీ భవన్ వద్ద ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిభిరంలో 100మందికి పరీక్షలు చేసినట్లు రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ చిలుకూరి వీరరాఘవయ్య, అధ్యక్ష, కార్యదర్శులు కరణం హనుమంతరావు, షేక్ కాలేషావలి తెలిపారు. వీరిలో 45మందికి శుక్లంల ఆపరేషన్ చేయాలని వైద్యులు నిర్ణయించారని తెలిపారు. వీరిని కాకాని శంకర్ కంటి ఆసుపత్రికి సోమవారం తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చిలుకూరు వీర రాఘవయ్య మాట్లాడుతూ గత 16ఏళ్లుగా ఏడాదికి రెండుసార్లు కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 7500మందికి శుక్లంల ఆపరేషన్లు చేయించామని తెలిపారు. ఉచితంగా కళ్ళజోళ్ళ పంపిణీ చేశామన్నారు. ఈ 16 ఏళ్ళ కాలంలో ఆపరేషన్ చేయించుకున్న ఎవరికీ ఏ ఇబ్బంది రాలేదని తెలిపారు. శంకర్ కంటి వైద్యశాల వైద్యులు కూడా తమకు ఎంతో సహకరించారని తెలిపారు. భవిష్యత్తులో ఇలా ఎన్నో శిబిరాలు పెట్టి ప్రజలను ఆదుకుంటామని తెలిపారు. డాక్టర్ పద్మప్రియ, డాక్టర్ చింతన్ రోగులను పరీక్షించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ పంగులూరు కోశాధికారి గుర్రం ఆంజనేయులు, రోటరీ సభ్యులు జాగర్లమూడి సుబ్బారావు, బాచిన వెంకట రామారావు, రాయిని వెంకట సుబ్బారావు, పోలిశెట్టి సీతారామయ్య, పోతిని ప్రసాద్, ఇమ్మడిశెట్టి సుబ్బారావు, క్యాంప్ ఇన్చార్జి గంగాధర్, శంకర్ కంటి వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్ష చేస్తున్న వైద్యులు

స్కాలర్‌షిప్‌కు అర్హత పరీక్ష

అద్దంకిలో స్కాలర్షిప్ అర్హత పరీక్షలో విద్యార్థులు

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని శ్రీ ప్రకాశం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల్లో ఆదివారం పరీక్ష నిర్వహించారు. విద్యోన్నతి ఫౌండేషన్ డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణ మాట్లాడుతూ మండలంలోని 10ఉన్నత పాఠశాలల నుండి 113 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పంగులూరు, ఇంకొల్లు మండలాల్లో విద్యార్థులు ఆయా మండలాల్లోనే పరీక్షలు విద్యార్థులకు నిర్వహించారు. సిండికేట్ బ్యాంకు రిటైర్డ్ మేనేజర్ తాళ్లూరి బాబురావు మాట్లాడుతూ గతంలో బ్యాంకులో పని చేసేట ప్పుడు ఎంత విలువలతో ఉన్నారో అలాంటి విలువలతో నేడు విద్యార్థులకు విద్యాసేవ చేయుటకై మంచి తలంపుతో విద్యోన్నతి ఫౌండేషన్ స్థాపించి ఆర్థిక పరమైన సేవ చేయటం గొప్ప విషయమని అన్నారు. ఈ ఎగ్జామ్‌కు చీఫ్‌గా అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు వ్యవహరించారు. ఇన్విజి లెటర్స్‌గా మలాది శ్రీనివాసరావు, కావూరి ధనలక్ష్మి, ఎన్ తరుణ్, కె రత్తయ్య, బి హనుమంతరావు వ్యవహరించారు.

పంగులూరు : విద్యోన్నతి ఫౌండేషన్ 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించే టాలెంట్ టెస్టు పంగులూరు జెడ్పి ఉన్నత పాఠశాల్లో ఆదివారం నిర్వహించారు. మండలంలోని 10వ తరగతి చదువుతున్న 67 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణ మాట్లాడుతూ తన తండ్రి మాజీ సర్పంచ్ దూళిపాళ్ల వెంకటేశ్వర్లు, రిటైర్డ్ హెచ్ఎం బోడెంపూడి రామ్మూర్తి జ్ఞాపకార్థం ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పంగులూరు, ఇంకొల్లు, అద్దంకి మండలాల్లో విడివిడిగా పరీక్షలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. మండలానికి ఐదుగురు విద్యార్థులను గుర్తించి, మూడు మండలాల్లో 15మంది విద్యార్థులకు ఏడాదికి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున స్కాలర్షిప్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటర్ లేదా తచ్చుమానమైన చదువుకు రెండేళ్ల పాటు ఇస్తామన్నారు. ఒక్కొక్క విద్యార్థికి రెండేళ్లకు రూ.20వేలు అందజేస్తామన్నారు. అద్దంకిలో 113 మంది, ఇంకొల్లులో 76 మంది, పంగులూరులో 64 మంది మొత్తం 253 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు చెప్పారు. పంగులూరు పరీక్ష కేంద్రంలో టాలెంట్ టెస్ట్ చీఫ్ గా కె వీరాంజనేయులు, వి విజ యలక్ష్మి, టి జానకి, విద్యాదాత వడ్డవల్లి వీరనారాయణ, సాఫ్ట్వేర్ ఇంజనీర్ పి ఆదిత్య పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల్లో విద్యోన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఉపకారవేతనం కొరకు ప్రతిభ పరీక్ష ఆదివారం విశ్రాంత ఉపాధ్యాయులు కరి కమలేశ్వరరావు, గోరంట్ల హరిబాబు, ఆవుల హనుమంతరావు, తగిరశ వీరాంజనేయులు, కరి బ్రహ్మం నిర్వహించారు. ఇంకొల్లు, పావులూరు, దుద్దుకూరు, పూసపాడు, గంగవరం పాఠశాలల విద్యార్థులు 74మంది పాల్గొన్నారు. సోమేపల్లి రామమోహనరావు ప్రశ్నాపత్రం విడుదల చేశారు.

పంగులూరులో టాలెంట్ టెస్ట్ రాస్తున్న విద్యార్థులు

నేత్ర దానం

ప్రజాశక్తి - అద్దంకి

వెంకటేశ్వర్లు

పట్టణంలోని విశ్వ భారతి స్కూల్ వద్ద నివాసం ఉంటున్న గునుపూడి వెంకటేశ్వర్లు(74)శనివారం రాత్రి మృతి చెందారు. ఎంతో మంది కంటి చూపు లేక అంధత్వంతో బాధ పడుతున్న వారికి నేత్ర దానం చేయడానికి చుండూరి మురళీ సుధాకర్ ప్రోత్సాహంతో మృతిని కుమారుడు నరేంద్ర, కుటుంబ సభ్యులు అంగీకారం తెలిపారు. మృతిని కుమారుడు అంగీకారం మేరకు గుంటూరులోని శంకర్ నేత్రాలయం వైద్యులు డాక్టర్ మహబూబ్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మృతిని నివాసంలో నేత్రాలను సేకరించారు. కార్యక్రమంలో భాస్కర్ సప్లయ్ అధినేత గార్లపాటి శ్రీనివాసరావు, గునుపూడి వీరాంజనేయులు పాల్గొన్నారు.

ఘంటసాలకు నివాళి అర్పిస్తున్న నాయకులు

ఘంటసాలకు ఘన నివాళి

ప్రజాశక్తి - అద్దంకి

అమర గాయకుడు ఘంటసాల 50వ వర్ధంతి సందర్భంగా ఘంటసాల గానభారతి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నివాళి అర్పించారు. సంస్థ అధ్యక్షులు మోటుపల్లి రామదాసు, సినీ విశ్లేషకులు అన్నమనేని వెంకట్రావు, రిటైర్డు ఆర్‌జెడి యు దేవపాలన, శ్రావణ కుమార్, బాలు, పిసిహెచ్ కోటయ్య, చెన్నుపల్లి వెంకటేశ్వర్లు, మస్తాన్, ప్రసాద్ పాల్గొన్నారు. గాయకుడు శేషగిరి ఘంటసాల పాటల కచేరీ నిర్వహించారు.

బాపట్ల : ఘంటసాల వెంకటేశ్వరరావు గానం అజరామరమని ప్రజాకవి, వైద్య విద్వాన్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. సాహితీ భారతీయ అధ్యక్షులు రావూరి నరసింహవర్మ, మర్రి మాల్యాద్రిరావు, ఆదం షఫీ, ఎం కృష్ణ, ఎం జాకాబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్ర మూర్తి పాల్గొన్నారు.

జంపనిలో చర్చి మహోత్సవం

ప్రజాశక్తి - వేమూరు

మండలంలోని జంపని గ్రామంలో నూతనంగా నిర్మించిన చర్చి మహెూత్సవంలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. వైసిపి ఇన్‌ఛార్జి వరికుటి అశోక్‌బాబు తనయుడు తేజస్వి, గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి శాలెం రాజ్ విడివిడిగా హాజరయ్యారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, వైసిపి నాయకులు, గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - యద్దనపూడి

మండల కేంద్రమైన యద్దనపూడిలోని జూనియర్ కళాశాల నందు సోమవారం 4వ విడత ఆసరా సమావేశం జరుగు తుందని డిఆర్డిఎ ఎపిఎం వెంకటరావు తెలి పారు. 621 స్వయం సహాయ సం ఘాలకు రూ.5కోట్ల 36లక్షల 81 వేలు వస్తాయని చెప్పారు. వైసిపి ఇంచార్జి ఆమంచి కృష్ణ మోహన్ పాల్గొంటారని తెలిపారు.

16న గ్రామీణ బంద్

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ఈనెల 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు కోరారు. ఆదివారం జరిగిన ప్రచార జాతాలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని ప్రాధాన్యత రంగంగా గుర్తించాలని అన్నారు. స్వామినాధన్ కమిటి సిఫార్సులను అమలు చేసి గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగే బంద్‌లో అందరూ పాల్గొనాలని కోరారు.

మాట్లాడుతున్న బాలినేని శ్రీనివాసరెడ్డి, పక్కనే మంత్రి సురేష్

మంత్రులిద్దరిలో ఎవరు ఓడినా..

నేనే ఓడించానంటారు..

మాజీ మంత్రి బాలినేని కీలక వ్యాఖ్యలు..

ప్రజాశక్తి-టంగుటూరు

తాను పార్టీలో ఉండి ద్రోహం చేయలేను.. లేకుంటే చెప్పలేను.. ఇద్దరు మంత్రులను నా పక్కనపెట్టి సీఎం జగన్మోహన్‌రెడ్డి నాకు పరీక్ష పెట్టారు.. ఇద్దరిలో ఎవరు ఓడినా బాలినేనే ఓడించారంటారు..' అంటూ మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం మండలంలోని అనంతవరం, సూరారెడ్డిపాలెం గ్రామాలలో ఇంటిగ్రేటెడ్ సచివాలయ భవనాల సముదాయం ప్రారంభోత్సవానికి మంత్రి ఆదిమూలపు సురేష్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. తొలుత మంత్రి సురేష్, బాలినేని శ్రీనివాసరెడ్డి అనంతవరం గ్రామానికి వచ్చిన సమయంలో గ్రామ నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ అనంతవరం తొలి నుండీ తాను కార్యకర్తల సంక్షేమం కోసమే పోరాటం చేశానన్నారు. కొండపి నియోజకవర్గంలో నాయకత్వం విభేదాల వల్లనే గత రెండు దఫాలుగా వైసిపి ఓటమిపాలైనట్లు తెలిపారు. కార్యకర్తలు, ఓటర్లు మాత్రం వైసిపిలోనే ఉన్నారని చెప్పారు.

జిల్లాలోనే ఆదర్శంగా సచివాలయ భవనాలు

మండలంలోని అనంతవరం సచివాలయ భవనాల సముదాయం నిర్మాణాల నాణ్యతను జిల్లాలోనే ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఇక్కడి నాయకులంతా పట్టుదలతో సచివాలయ భవనాలను ఇంతటి నాణ్యతగా నిర్మించడం అభినందనీయమన్నారు. అనంతవరం గ్రామంలో రూ 1.05 కోట్ల ఉపాధి హామీ పథకం నిధులతో సచివాలయం, హెల్త్ సెంటర్, రైతు భరోసా కేంద్రం, మిల్క్ సెంటర్ భవనాలతో పాటు సూరారెడ్డిపాలెంలో రూ 83.5 లక్షలతో లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన భవనాలను మంత్రి సురేష్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో అనంతవరం సర్పంచ్ ఉప్పలపాటి శివరామరాజు, గ్రామ సీనియర్ నాయకులు ఏవిఎస్ రాజు, గ్రామ వైసీపీ కన్వీనర్ ఉప్పలపాటి సుబ్బరాజు, సొసైటీ డైరెక్టర్ ఉప్పలపాటి నాగరాజు, ఎంపీటీసీ కస్మూర్తి కోటేశ్వరరావు, జెసిఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, మండల వైసీపీ అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, నాయకులు సూదనగుంట నారాయణరావు, పుట్టా వెంకట్రావు, సూరారెడ్డిపాలెం నాయకులు తక్కెళ్ళపాటి సుధాకర్, నర్రా శ్రీనివాసులు, అల్లం వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ యరమాల కోటేశ్వరరావు, మండల స్థాయి అధికారులు కోట శ్రీహరి, ఎం సుభాషిణి, జి స్వర్ణలత, ఏ సుబ్బారావు, అనంతవరం పంచాయతీ నాయకులు జిల్లా చంద్రశేఖర్, మర్రి భాస్కర్ రెడ్డి, వల్లభుని అర్జున్, కన్నా వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే బీసీల అభివృద్ధి

- దామచర్ల జనార్ధన్‌రావు - ఉత్సాహంగా రజకుల ఆత్మీయ సభ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న దామచర్ల జనార్దన్‌రావు

తెలుగుదేశం పార్టీ హయాంలోనే బిసిల అభివృద్ధి జరిగిందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. స్థానిక పాటిబండ్ల గోపాల స్వామి కళ్యాణ మండపంలో ఆదివారం ప్రకాశం జిల్లా రజక ఆత్మీయ సభ ఆదివారం జరిగింది. తొలుత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావ్ పూలే, చాకలి ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి పొదిలి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ రజకులు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. రజకులకు దోబీ ఘాట్‌లు, స్థలాలు, కుంటలు, చెరువులు ఇచ్చి వృత్తిపరంగా వారిని ఆదుకుందన్నారు. వైసిపి ప్రభుత్వంలో రజకుల చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురవుతున్నా పట్టించుకున్న నాధుడు లేడన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని రానున్న సార్వత్రిక ఎన్నికలలో గెలిపించుకోవటం ద్వారా రజకులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించుకోవటానికి అవకాశం ఉందన్నారు. రానున్న ఎన్నికలలో రజకులు తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పోరాడి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ప్రసంగించారు. కార్యక్రమంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత రజకులను అన్ని విధాల ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ తీర్మానం చేశారు. సమావేశంలో రాష్ట్ర రజక సాధికారక కమిటీ కన్వీనర్ జి.రామకృష్ణ, జిల్లావ్యాప్తంగా రజకులు పాల్గొన్నారు.

కర్షకలోకానికి వెన్నుదన్నుగా 'బాపట్ల' కళాశాల

- **బాపట్ల వ్యవసాయ కళాశాలను ప్రపంచస్థాయి వ్యవసాయ సాంకేతిక శిక్షణకు వేదిక చేస్తాం..**
- **ఉప కులపతి శారదజయలక్ష్మిదేవి**

ప్రజాశక్తి - బాపట్ల

ప్రపంచ స్థాయి వ్యవసాయ సాంకేతిక శిక్షణకు బాపట్ల వ్యవసాయ కళాశాలను వేదికగా అభివృద్ధి చేస్తామని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆర్ శారద జయలక్ష్మి దేవి అన్నారు. క్షేత్రస్థాయిలో అన్నదాతల అనుభవాలు వ్యవసాయ విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి కర్షక లోకానికి అధిక ఆహార ఉత్పత్తుల సాధనకు వెన్నుదన్నుగా కళాశాల నిలుస్తోందని అన్నారు. కళాశాల పూర్వవిద్యార్థుల సహకారంతో కళాశాల్లో అగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్స్ ట్రస్ట్ ఫర్ కాలేజ్ డెవలప్ మెంట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలమ్ని హౌస్‌ను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడారు. 79 వసంతాల చరిత్రగల వ్యవసాయ కళాశాల్లో మారుతున్న కాలమాన పరిస్థితుల దృష్ట్యా పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో అధిక ఉత్పత్తుల సాధనతో హరిత విప్లవానికి నాంది పలికిందని అన్నారు. కళాశాల్లో ఆలమ్ని హౌస్ నిర్మాణానికి పూర్వ విద్యార్థులు భూరి విరాళాలు అందించి విద్య నేర్పిన కళాశాల ఋణం తీర్చు కోవడం హర్షణీయమని అన్నారు. విద్య, వ్యాపార, శాస్త్ర సాంకేతిక, ఏ రంగమైనా అభివృద్ధి చెందాలంటే విద్యార్థి లోకంతోనే సాధ్యమని అన్నారు. పూర్వ విద్యార్థులు వర్తమాన విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. వ్యవసాయ విద్య అభ్యసించిన ఎందరో విద్యార్థులు నేడు విశ్వవ్యాప్తంగా వివిధ పదవుల్లో ఉన్నత స్థాయిల్లో ఉన్నారని అన్నారు. అధ్యాపకులు విద్యతోపాటు విలువలు నేర్పించడం ద్వారా కళాశాల అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి దోహదపడిందని అన్నారు. కేవలం పది నెలల్లో ఇంత విశాలమైన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభించడం చారిత్రక ఘట్టమన్నారు. భవనాన్ని సకల సౌకర్యాలతో నిర్మించిన ఆలమ్ని హౌస్ కమిటీని అభినందించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల అసోసియేట్ డీన్ వి శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ విశ్వ విద్యాలయం బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో 2వేల చదరపు మీటర్ల స్థలాన్ని భావన నిర్మాణానికి కేటాయించిందని అన్నారు. కళాశాల ప్రాంగణంలో జాతీయ స్థాయిలో జరిగే సమావేశాలు, సెమినార్లు, వర్క్ షాపులు, శిక్షణ తరగతుల నిర్వహణ సామర్థ్యంతో ఇతర రాష్ట్రాల నుండి వచ్చే అతిథులు, పూర్వ విద్యార్థుల వసతి కోసం ఈ భవనం నిర్మించినట్లు తెలిపారు. భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రమాణాల స్థాయిలో తీర్చిదిద్దుతామని అన్నారు. రూ.లక్ష, అంతకు మించి విరాళాలిచ్చిన సీనియర్ పూర్వ విద్యార్థులను, పూర్వ ప్రాచార్యులను ఘనంగా సన్మానించారు. తొలుత వ్యవసాయ సాంకేతిక సమాచార కేంద్రం నూతన భవన నిర్మాణానికి రూ.50లక్షల భూరి విరాళాన్ని ప్రకటించిన వి హరిప్రసాద్ దంపతులు భూమి పూజ చేశారు. రైతులకు సాంకేతిక సలహాలు సంప్రదింపులకు అనువుగా రైతు సేవా కేంద్రాన్ని నిర్మించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ బిఎస్సీ చివరి ఏడాది విద్యార్థులు అనుభవపూర్వక అభ్యాసన ద్వారా రూపొందించిన ఉత్పత్తుల విక్రయ కేంద్రంగా ఈ భవనం సేవలు అందిస్తుందని అన్నారు. కమిటీ కన్వీనర్ టి వెంకట శ్రీధర్ వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థి, మాజీ కేంద్ర మంత్రి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ జి కరుణా సాగర్, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ జి రామారావు, కమిటీ సభ్యులు కె సుశీల, వి జ్యోతి, కె హేమ, ఎం రవి బాబు, వి సీతారాం బాబు పాల్గొన్నారు.

జగన్‌ను ఇంటికి పంపే సమయం ఆసన్నమైంది..

పెద్దకొత్తపల్లిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో టిడిపి నేతలు

ప్రజాశక్తి-మద్దిపాడు

వైసిపి పాలనలో ప్రతి ఒక్కరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జగన్‌ను ఇంటికి పంపే సమయం దగ్గర్లోనే ఉందని తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలు పేర్కొన్నారు. మండల పరిధిలోని పెద్దకొత్తపల్లిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ, టిడిపి కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఆదివారం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, మాజీ ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బి ఎన్ విజయ్ కుమార్, ఒంగోలు పార్లమెంటు కమిటీ అధ్యక్షులు నూకసాని బాలాజీ హాజరై.. మాట్లాడారు. రానున్నది టిడిపి ప్రభుత్వమేనని, మరలా నారా చంద్రబాబునాయుడును సీఎంగా చూస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ మండవ రంగారావు, టిడిపి మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు, గ్రామ నాయకులు నల్లూరి సంజీవరావు పాల్గొన్నారు.

అర్హులందరికీ పక్కాగృహాల నిర్మాణం

- **జిల్లాలో 10,592 మంది లబ్ధిదారులు**
- **జగనన్న కాలనీల్లో అన్ని వసతులూ ఏర్పాటు..**
- **జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ పి.ప్రసాద్**

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న పేద, బలహీనవర్గాల వారందరికీ పక్కాగృహాల నిర్మాణం కోసం కృషి చేస్తున్నట్లు జిల్లా గృహ నిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో నిరుపేదలందరికీ సొంత ఇంటి స్థలం, గృహ నిర్మాణాలకు ఆర్థిక చేయూతనందిస్తున్నామన్నారు. జిల్లాలో జరుగుతున్న గృహ నిర్మాణాలు వాటి పురోగతిపై ఆ శాఖ పీడీ ప్రసాద్ 'ప్రజాశక్తి' ముఖాముఖిలో వివరాలు వెల్లడించారు.

బాపట్ల జిల్లాలో నియోజకవర్గాల వారీగా వేమూరు 11,819, రేపల్లె 2909, బాపట్ల 3464, పర్చూరు 3761, అద్దంకి 5159, చీరాల 3333, మొత్తంగా 31,165 పక్కా గృహాలు మంజూరయ్యాయి. 289 జగనన్న కాలనీల ద్వారా గృహ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు జిల్లాలో 14 వేల గృహాల నిర్మాణాలు పూర్తయ్యాయి. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల కార్యక్రమంతో నిరుపేదల సొంతింటి కల సాకారం చేసే కృషి జరుగుతోంది. గృహనిర్మాణాలకు ప్రభుత్వం ఇచ్చే నగదుతో పాటు, స్వయం సహాయక సంఘాలలోని సభ్యులుగా ఉన్న మహిళలందరికీ ప్రభుత్వం అదనపు రుణాలు ఇస్తోంది. ఆ రుణాలకైన వడ్డీ సొమ్ము లబ్ధిదారులకు భారం కారాదని ప్రభుత్వమే తిరిగి చెల్లిస్తుంది. ఈ మేరకు అక్రమాలకు తావు లేకుండా లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా నగదు జమ చేస్తున్నారు. ఇటీవలే జిల్లాలోని 10,592 మంది లబ్ధిదారులకు రూ.1.42 కోట్లను లబ్ధిదారుల ఖాతాలకు ప్రభుత్వం జమ చేసింది.

పక్కాగృహాల నిర్మాణాలను వేగవంతం చేయడం కోసం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, మహిళా సమాఖ్యలకు గృహ నిర్మాణాల బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఎప్పటికప్పుడు గృహనిర్మాణాలపై అధికారులతో సమీక్షలు చేస్తున్నారు. ఎక్కడయినా గృహాలు అర్ధాంతరంగా నిలిచిపోతే అందుకుగల కారణాలను తెలుసుకుని వాటికి పరిష్కారం చూపుతున్నారు.

జిల్లాలో లోతట్టు ప్రదేశాల్లో ఉన్న కాలనీల సమగ్రాభివృద్ధి కోసం నిధులు కేటాయించారు. అంతర్గత రహదారుల నిర్మాణాలు, విద్యుత్, గృహాల కట్టుబడి కోసం నీటి వసతి కల్పించారు. జగనన్న కాలనీలలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న పక్కా గృహాలకు తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారు. కావలసిన సౌకర్యాలు సమకూరుస్తున్నారు. పక్కా గహాలను నిర్మించుకోలేక ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులకు కావలసిన చేయూతనందిస్తున్నారు. లబ్ధిదారులకు అవసరమైన ఇటుకలు తక్కువ ధరకు లభించేలా చర్యలు చేపట్టాం. గృహనిర్మాణాలకు సెంట్రింగ్ కొరత ఉన్న నేపథ్యంలో కొత్తగా సెంట్రింగ్ యూనిట్లను మంజూరు చేయడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం ఒక్కొక్క ఇంటి నిర్మాణం కోసం 20 టన్నుల ఇసుక, సిమెంట్ 100 బస్తాలు, స్టీల్ 480 కిలోల చొప్పున దశలవారీగా ఇవ్వడం జరుగుతుంది. లబ్ధిదారులు కోరితే రెడిమేడ్‌గా తయారు చేసిన దర్వాజాలు, కిటికీలు ఇస్తున్నారు. ఇలా మొత్తంగా రూ 1.80 లక్షలు ప్రభుత్వం ఇస్తుంది. పొదుపు గ్రూపుల్లో ఉన్న మహిళా గృహ లబ్ధిదారులకు అదనంగా రూ.35 వేల రుణంగా ఇస్తున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా 90 రోజుల పనిదినాలు కల్పిస్తున్నారు. లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవడానికి కావలసిన పూర్తి సహకారాన్ని అందిస్తున్నాం. బిల్లులు కూడా ఎప్పటికప్పుడు విడుదలవుతున్నాయి. ప్రస్తుత కాలం గృహనిర్మాణాలకు అనుకూలం అయినందున పక్కాగృహాల మంజూరు పొందిన లబ్ధిదారులు త్వరితంగా గృహాలు నిర్మించుకోవాలి.